ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

గుంటూరు జిల్లా వార్తలు

5

శుక్రవారం 18 అక్టోబరు 2024



- నోరూరించే తెనాలి బెల్లం జిలేబి
- ఆరు దశాబ్దాల నుంచి తెనాలికి ప్రత్యేకం
- దేశ విదేశాల్లోని జిలేబి ప్రియుల కోసం ఇక్కడి నుంచి పార్సిల్స్
- ఒక వీధికే జిలేబి కొట్ల బజారుగా పేరుతెచ్చిపెట్టి..

8



వైసీపీకి.. పచ్చధనం



ఆహ్లాదం పంచాల్సిన చెట్లు.. మొక్కలు వైసీపీ నేతలకు కాసులు కురిపించాయి. సాధారణంగా ముఖ్యమంత్రిగా జగన్ ఎక్కడికైనా వస్తున్నాడంటే ఆ ప్రాంతంలో పెద్దపెద్ద వృక్షాలు కొట్టాల్సిందే. అలా కొట్టిన చెట్లు వైసీపీ నేతలు అమ్మేసుకుని సొమ్ము చేసుకు నే వారు. అదేవిధంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత ఐదేళ్లలో జరిగిన ముఖ్యమంత్రి సభా ప్రాంగణాల అలంకరణకు పెద్దఎత్తు న మొక్కలు కొనుగోలు చేసేవారు. ఆ తర్వాత ఆ మొక్కలను కూడా అమ్మేసుకుని సొమ్ములు జేబుల్లో వేసుకునే వారు. ఇలా వైసీపీ హయాంలో కొట్టేసిన చెట్లు.. సభాలంకరణలకు కొనుగోలు చేసిన మొక్కలు కాసులు కురిపించాయి. అధికారులు, నేతలు ఎక్కడికక్కడ కుమ్మక్కై పచ్చధనంతో జేబులు నింపుకునేవారు. ఇసుక నుంచి తైలం తీ యడం కష్టమేమో కానీ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దేని నుంచైనా కాసులు కురిపించొచ్చనేది నిరూపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గత ప్రభుత్వ కాలంలో జరిగిన ఘరానా దోపిడీ సంఘటనలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. వీటిలో కొన్ని సంఘటనలు చూస్తే ఈ రూపంలోనూ దోచుకో వచ్చా! అన్న ఆశ్చర్యం కలగక మానదు. అటువంటి వాటిలోదే మొక్కల కొనుగోళ్లు, అమ్మకాల కోణం.







- జగన్ సభలకు మొక్కల పేరిట దోపిడీ
- చెట్లు కొట్టినా.. మొక్కలు కొన్నా కాసులే కాసులు
- వైసీపీ నేతలు, మున్సిపల్ సిబ్బంది కుమ్మక్కు
- పట్టణాల సుందరీకరణ మొక్కలూ అమ్మకాలు
- కూటమి ప్రభుత్వంలోనూ మున్సిపాల్టీల్లో అక్రమాలు
- పట్టణ పార్కుల్లో నాటాల్సిన మొక్కలు కూడా మాయం

తెనాలి, అక్టోబరు 17 (ఆంధ్ర జ్యోతి): గత వైసీపీ హయాంలో మహా వృక్షాలపై గొడ్డలి వేటు పడిందంటే, చెట్లు నేలకొరిగాయంటే ఒక్కటే గుర్తు.. అక్కడికి జగనన్న వస్తున్నాడని. ఇది జనానికి తెలిసిన ఒకవైపు కోణమే. మరో కోణంలో.. జగన్ వస్తున్నాడంటే రూ.లక్షల విలువైన మొక్కలనూ కొనుగోలు చేసేవారు. రోడ్ల వెంట మహా వృక్షాలు నేలవాలి, పచ్చదనం మాయమై మోడువారినా పర్వాలేదు కానీ, జగన్ పాల్గొనే ప్రాంతం పచ్చగా కనిపించాలట. దీనిని అడ్డుపెట్టుకుని కొందరు నేతలు, మున్సిపల్ సిబ్బంది లెక్కలేనంత ప్రజాధనాన్ని దోచేశారు. చెట్లు.. మొక్కలు.. ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుతాయని అందరికీ తెలుసు. కానీ కాసులు కూడా కురిపిస్తాయని, మొక్కల మాటున రూ.కోట్లు వెనకేయవచ్చని వైసీపీ నేతలు నిరూపించారు. తాడేపల్లి ప్యాలస్ నుంచి జగన్ బయటకు అడుగుపెడితే పచ్చని చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేయించేవారు. అదే సమయంలో (మిగతా 8వ పేజీలో..)



భారీ క్రేన్‌లు, కోత యంత్రాలతో మనుషులనుపెట్టి నరికేస్తున్న మహా వృక్షాలు



ఇంతటి భారీ మొద్దులతో తరలిపోయిన లారీలు.. ఇటువంటి కలపనే టన్ను రూ.1100కి కట్టబెట్టేశారు

తరాలు మారినా.. తరగని తియ్యదనం



50% ఇవ్వాల్సిందే



- మద్యం వ్యాపారులకు బెదిరింపులు
- నరసరావుపేటలో ప్రారంభం కాని షాపులు
- వాటా ఇప్పిస్తామని వసూళ్లు చేపట్టిన నేతలు
- టీడీపీ నేతల మధ్య మద్యం వ్యాపారం రగడ



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి) మద్యం షాపుల దరఖాస్తుల ప్రక్రియ నుంచి ప్రారంభమైన బెదిరింపులు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ మద్యం వ్యాపారం ప్రైవేటుకు మారగా దానిని చేజిక్కించుకునేందుకు టీడీపీ నేతలు వారి అనుచరుల ద్వారా ముమ్మర ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో దరఖాస్తుల దాఖలకు వ్యాపారులు వెనుకంజ వేయగా టీడీపీ అధిష్ఠానం రంగంలోకి దిగి హెచ్చరికలు చేసింది. దీంతో లాటరీ ప్రక్రియ వరకు జోక్యం చేసుకోలేదు. మద్యం దుకాణాలను దక్కించుకున్న వారు వాటి ఏర్పాటుకు సిద్ధమవుతున్న క్రమంలో మళ్లీ టీడీపీ నేతలు రంగంలోకి దిగారు. లైసెన్సు ఘట్టం ముగిశాక 50 శాతం వాటా ఇవ్వాల్సిందేనని పట్టుపడుతున్నారు. అయితే ఎక్కడా లేనట్లు నరసరావుపేటలోనే మద్యం దుకాణాల విషయంలో టీడీపీ నేతల మధ్య రచ్చ జరుగుతుంది. షాపులు దక్కించుకుంది కూడా తెలుగుదేశం నేతలే కావడం.. వాటా అడుగుతున్న వారు ఆ పార్టీ వారే కావడం విశేషం. మద్యం షాపుల రచ్చ పార్టీకి నష్టం చేకురేలా ఉందన్న వాదన పార్టీలో వినిపిస్తోంది. 50 శాతం వాటా ఇవ్వకుంటే వ్యాపారాలు ఎలా చేస్తారో చూస్తామంటూ బెదిరిస్తున్నట్లు బాధితులు తెలిపారు. ఈ వివాదం నేపథ్యంలోనే లాటరీ ఘట్టం ముగిసి మూడు రోజులైనా పలువురు నరసరావుపేటలో దుకాణాలు ప్రారంభించలేదని సమాచారం. మద్యం షాపుల రచ్చపై కొందరు నేతలు అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. కొన్ని షాపులను ప్రారంభిస్తామని ఎలా అడ్డుకుంటారో చూస్తామని షాపుల్లో వాటాదారులైన టీడీపీ నేతలు చెబుతున్నారు.

వాటాల పేరుతో వసూళ్లు.. దరఖాస్తులు

మద్యం షాపుల్లో వాటాలు ఇప్పిస్తామని టీడీపీ నేతలు గ్రూపులుగా ఏర్పడ్డారు. ఐదు పైసలు వాటాకు రూ.7.50 లక్షలు చెల్లించాలని కొంత మొత్తాన్ని వసూలు చేసినట్లు చెబుతున్నారు. ఇలా వసూలు చేసిన డబ్బుతో పట్టణంలో 26, రూరల్ పరిధిలో 14 దరఖాస్తులు దాఖలు చేసినట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. అయితే రూరల్‌లో ఒక షాపు, పట్టణంలో ఒక షాపు లాటరీలో సదరు గ్రూపునకు దక్కాయి. మరో గ్రూపుగా ఏర్పడిన టీడీపీ నేతలు పట్టణంలోని ఏడు షాపులకు 60 దరఖాస్తులు, రూరల్ పరిధిలోని షాపులకు 25 దరఖాస్తులు దాఖలు చేశారు. ఈ గ్రూప్‌నకు రూరల్ పరిధిలో ఒక షాపు, పట్టణంలో ఐదు షాపులు లాటరీలో లభించాయి. అయితే వాటాల కోసం వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో షాపులు పొందిన వారిని వాటాలు కోరుతూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

పోలీసుల అత్యుత్సాహం

లాటరీలో షాపులు పొందిన వారిని కొందరు టీడీపీ నేతలు పోలీసుల ద్వారా వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బార్‌ల్లో పనిచేసే సిబ్బందిని స్టేషన్లకు తీసుకువెళ్లడం, బార్‌ల వద్ద డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడమే ఇందుకు నిదర్శనమన్న వాదనలు వినిపిస్తున్నాయి. మద్యం షాపుల ఏర్పాటులో పోలీసు శాఖ పాత్ర లేదు. అయినా పోలీసులు మద్యం షాపుల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలున్నాయి. నరసరావుపేటలోని బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్న నేతలు కొందరు లాటరీలో మద్యం షాపులు పొందారు. ఈ క్రమంలో బార్‌లలో పనిచేస్తున్న వ్యక్తులను పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి బెదిరిస్తున్నారు. దీనిపై వ్యాపారులు మండిపడుతున్నారు. మద్యం షాపుల విషయంలో టీడీపీలో నడుస్తున్న వివాదంలో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పోలీసుల చేత వ్యాపారులను బెదిరిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సీపీ.. స్కాం

- ఇన్‌చార్జి హోదాలో భారీగా వసూళ్లు
- అక్రమాలకు అడ్డాగా టౌన్ ప్లానింగ్ మార్పు
- అక్రమ కట్టడాల నుంచి భర్త చేత వసూళ్లు
- టీడీఆర్ బాండ్లు నుంచి గ్రీన్‌గ్రేస్ వరకు అక్రమాలు
- వెలుగు చూస్తున్న నాటి టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమాల చిట్టా



అమరావతి రోడ్డులో జరిగిన డబల్ సెల్లార్ అక్రమ తవ్వకాలు(ఫైల్)

గుంటూరు(కార్పొరేషన్), అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): టౌన్‌ప్లానింగ్ అంటే నిర్మాణాలకు అనుమతులు జారీ.. ప్లాన్‌లో చూపినట్లు కట్టడాలు జరుగుతున్నాయా లేదా.. అని చూడాలి. కానీ గుంటూరు నగర పాలక సంస్థలో టౌన్‌ప్లానింగ్ అంటే అక్రమాలకు అడ్డాగా మార్చేశారు. టౌన్‌ప్లానింగ్‌ను స్కాంలకు నిలయంగా చేసేశారు. గతంలో టౌన్‌ప్లానింగ్ ఇన్‌చార్జి సీపీగా పనిచేసిన ఓ అధికారిణి అక్రమాలు అంతా ఇంతా కాదు. 2015 నుంచి ఆమె రెండు పర్యాయాలు గుంటూరు కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ విభాగంలో కీలక అధికారిగా పనిచేశారు. ఆమె టౌన్ ప్లానింగ్ అధికారిగా ఉండి తన భర్త ద్వారా అక్రమ కట్టడాల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పటి టీడీఆర్ బాండ్ల కుంభకోణం నుంచి తాజాగా వెలుగు చూసిన గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మాణాల్లో అక్రమాల వరకు ఆమె హయాంలోనే సాగాయి. అప్పట్లో ఆ అధికారిని నగరానికి చెందిన ఓ ముఖ్య నేత అండతో టీడీఆర్ బాండ్ల జారీలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారు. కాకాని రోడ్డు నుంచి జాతీయ రహదారి వరకు వయా పందుల కాలనీ మీదగా చేపట్టిన రోడ్డు విస్తరణలో కార్పొరేషన్ టీడీఆర్ బాండ్లను జారీ చేసింది. వాస్తవానికి అక్కడ మార్కెట్ ధర రూ.9,500 ఉండగా సమీపంలోని వాణిజ్య భవనం డోర్ నెంబర్ వేసి స్థలం విలువను 25 వేలకు పెంచేశారు. రోడ్డు విస్తరణ కింద స్థలాలు కోల్పోయే లబ్ధిదారులందరికీ దీనిని వర్తింపజేశారు. వాస్తవానికి గజానికి రూ.38 వేలు చొప్పున నష్టపరిహారం అందాల్సి ఉండగా రూ.లక్షపైగా టీడీఆర్ బాండ్లు జిరీ చేశారు. రూ.62 వేలు బాండ్లను అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారిణి ఎవరి పేరు చెప్తే వారి పేరున రాసి ఇవ్వాలనే షరతు విధించారు. దీనికి పెదకాకాని మండలం తక్కెళ్లపాడుకి చెందిన కొందరు రైతులు అడ్డం తిరిగి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో టీడీఆర్ కుంభకోణం వెలుగుచూసింది. దీనిపై విచారణకు ఆదేశించారు. తప్ప విచారణ జరగలేదు, ఆ అధికారిని తనకున్న రాజకీయ పలుకుబడి, అప్పటి నగర ముఖ్యనేతను ఉపయోగించుకుని వెంటనే బదిలీపై వెళ్లిపోయారు. అమరావతి రోడ్డులో చేపట్టిన మెగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో అక్రమ సెల్లార్ల తవ్వకాల్లో 2022 మార్చి 16న నలుగురు మృతి చెందింది కూడా ఈమె హయాంలోనే అంటే ఆశ్చర్యం కాదు. ఈ ఘటనపై అప్పటి కమిషనర్ విచారణ చేపట్టగా ఆ అధికారిని అక్రమాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు ప్లానింగ్ సెక్రటరీ ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

గ్రీన్‌గ్రేస్ అక్రమాల్లోనూ పాత్ర

తాజాగా వెలుగు చూసిన గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ల అక్రమ నిర్మాణాల వెనుక కూడా ఆ మహిళా అధికారిణి పాత్ర ఎంతో కీలకంగా ఉన్నట్లు సమాచారం. గ్రీన్‌గ్రేస్ అక్రమాలకు సహకరించిన అధికారుల్లో ఈమె పేరు ప్రధానంగా ఉంది. మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన నివేదికలో కూడా ఆ అధికారిని పేరు ఉంది.



గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్



ఫిర్యాదు చేస్తే బోరుగడ్డపై కేసు

- ఆధారాలతో బాధితులు ముందుకు రావాలి
- అనిల్‌కుమార్‌పై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు : ఎస్పీ సతీష్ కుమార్
- ఏఈఎల్సీ సభ్యుడిపై హత్యాయత్నం కేసులో అరెస్టు.. రాజమండ్రి జైలుకు

గుంటూరు, అక్టోబరు 17: సోషల్ మీడియాలో అభ్యంతరకమైన దూషణలతో బెదిరింపులకు పాల్పడిన రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌కుమార్ ఆగడాలపై బాధితులు ఎవరైనా ఆధారాలతో ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఏఈఎల్సీ సభ్యుడైన కర్లపూడి బాబుప్రకాష్‌ను 2021లో కత్తితో బెదిరించి రూ.50లక్షలు డిమాండ్ చేసిన కేసులో బోరుగడ్డ అనిల్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించామన్నారు. రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా విషయంలోనూ ఆయనపై పెద్దఎత్తున ఆరోపణలున్నాయన్నారు. అంతేగాక వర్డ్ అకాడమీ (యూకే) పేరుతో కన్సల్టెన్సీ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐఏఎస్‌నని చెప్పి 2018లో బోరుగడ్డ తమను మోసం చేసినట్లు బాధితుల ఫిర్యాదు మేరకు అనంతపురం 3 టౌన్ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు. ఆ తర్వాత అతడు ఎన్నో నేరాలు, మోసాలకు పాల్పడ్డాడన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లపై అప్పట్లో సోషల్ మీడియాలో అనేకసార్లు నిందిస్తూ అవమానపరుస్తూ పోస్టులు పెట్టాడన్నారు. తన వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులతో ఎంతోమందిని అవమానించి, అనేక నేరాల్లో పాల్గొన్నాడన్నారు. ఆయనపై ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 క్రిమినల్ కేసులు నమోదైనట్లు చెప్పారు. 2019లో అతడి ఆగడాలపై అరండల్‌పేట పోలీస్‌స్టేషన్లో రౌడీషీట్ తెరిచినట్లు చెప్పారు. బోరుగడ్డ అనిల్‌పై కృష్ణ, అనంతపురం జిల్లాలో కేసులు ఉన్నాయన్నారు. కాగా పెండింగ్‌లో ఉన్న మిగతా కేసుల్లో కోర్టులో వారెంట్ దాఖలు చేస్తామన్నారు. 4 కేసుల్లో అరెస్టు పెండింగ్ ఉండగా నాలుగు కేసులు దర్యాప్తులో ఉన్నాయన్నారు. కాగా బోర్ గడ్డ అనిల్ ను పోలీస్ కస్టడీ తీసుకొని పూర్తిస్థాయిలో విచారించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెనుక అదృశ్య శక్తులు ఎవరైనా ఉన్నారా అనేది గుర్తించాల్సి ఉందన్నారు.

- రుణాల రీషెడ్యూల్‌కు గ్రీన్‌సిగ్నల్
- 27,180 మంది అన్నదాతలకు లబ్ధి
- 1200 మంది చేనేతలకు రూ.25 వేల వరకు రుణం
- ఇంట్లో వస్తువులు దెబ్బతిన్న వారికి తక్కువ వడ్డీకే లోన్లు

రైతులకు శుభవార్త



గుంటూరు సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల వర్షాలతో సర్వసం నష్టపోయిన రైతులు, చేనేతలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. వ్యవసాయ రుణాలు రీ షెడ్యూల్‌కు బ్యాంకర్లు అంగీకరించినట్లు కలెక్టర్ నాగలక్ష్మి గురువారం అధికారికంగా తెలిపారు. సంవత్సరం లోపు ఉన్న వ్యవసాయ రుణాలను రైతులు రీ షెడ్యూల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర పంట రుణాలకు(మారటోరియం) తాత్కాలిక నిషేధంతో కలుపుకుని రెండేళ్ల వరకు ఎటువంటి జరిమానా, వడ్డీ లేకుండా పొడిగించుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. అయితే తీసుకున్న పంట రుణం గడువు ఉన్న వారికి మాత్రమే రీ షెడ్యూల్‌కు అవకాశం ఉంటుందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

పంట దెబ్బ తిన్న వారికి ప్రయోజనం..

ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురిసిన భారీ వర్షాలకు 24,589 మంది రైతులు, 2591 మంది ఉద్యాన రైతులు నష్టపోయారు. వారికి ఇప్పటికే ప్రభుత్వం నష్ట పరిహారం అందజేసింది. మరింత ఊతం ఇచ్చేందుకు రుణాలు రీ షెడ్యూల్‌కు ప్రభుత్వం సిద్ధమైంది. 27,180 రైతులు రుణాల రీ షెడ్యూల్‌కు అర్హులుగా అధికారులు నిర్ధారించారు. భారీ వర్షాలకు 815 పశువులు మృతి చెందగా 110 మంది యజమానులకు కూడా రుణాలు రీ షెడ్యూల్ చేయడంతో పాటు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వనున్నారు.

చేనేతకు అండగా...

భారీ వర్షాలకు 1200 మంది చేనేత కార్మికుల మగ్గాలు నీటిలో కొట్టుకుపోయి నష్టపోయారు. వారికి ఒక్కొక్కరికి రూ.25 వేల వరకు బ్యాంకుల నుంచి రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. చేనేత కార్మికులు బ్యాంకులను సంప్రదించి తక్కువ వడ్డీకే రుణాలు పొందాలని అధికారులు సూచించారు. వర్షాల వల్ల ఇల్లు దెబ్బతిన్న వారికి... ఇంట్లో ఉన్న ఫ్రిజ్‌లు, కూలర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైన వారికి కూడా రూ.25 వేల వరకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం బ్యాంకర్లను ఆదేశించింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వారికి కూడా రుణాలు రీ షెడ్యూల్‌కు అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

అమరావతిలో నేషనల్ గేమ్స్‌కు కృషి

- మంగళగిరి స్టేడియంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు
- సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో ఎంపీ కేశినేని



మార్చ్‌పాస్ట్ చేస్తున్న క్రీడాకారులు



పోటీలో తలపడుతున్న క్రీడాకారిణులు

8



విద్యార్థిని తేజస్వినిని అభినందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

సీఎంఏ టాపర్‌కు సీఎం అభినందన

- సీఎం రిలీఫ్ ఫండ్‌కు

మాస్టర్‌మైండ్స్ రూ. 7 లక్షల విరాళం

గుంటూరు(విద్య),అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రకటించిన సీఎంఏ ఫలితాల్లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన మాస్టర్‌మైండ్స్ విద్యార్థిని కొత్తపేట తేజస్వినిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. వెలగపూడిలోని సచివాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో మాస్టర్‌మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్, విద్యార్థిని తండ్రి తదితరులు పాల్గొన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను మాస్టర్‌మైండ్స్ సంస్థ తీర్చిదిద్దడం అభినందనీయమని చంద్రబాబు అన్నారు. ఇటీవల సంభవించిన వరదలకు నష్టపోయిన వారిని ఆదుకునేందుకు మాస్టర్‌మైండ్స్ తరపున సీఎం సహాయనిధికి రూ.7 లక్షలు డిడిని డైరెక్టర్ మోహన్ అందించారు.



నిజాంపట్నం హార్బర్‌లో 3వనెంబర్ ప్రమాద సూచిక

- మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

రేపల్లె, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం కారణంగా నిజాంపట్నం హార్బర్‌లో 3వ నెంబర్ ప్రమాద సూచిక ఎగురవేశారని పోర్టు కన్జర్వేటర్ మోకా వెంకటరామారావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ సముద్రంలో వేటకు వెళ్ళిన మత్స్యకారులు తిరిగి రావాలని, ఎవరూ వేటకు వెళ్లొద్దని సూచించారు.

అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు

- ముఖ్యమంత్రి ప్రకటనను తప్పుదారి పట్టిస్తున్న వైనం
- రెచ్చిపోతున్న అక్రమార్కులు
- పెసర్లంక, గాజుల్లంక వద్ద కృష్ణా నదిలో ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తెనాలి, చెరుకుపల్లికి తరలింపు
- పోలీసుల తీరుపై విమర్శలు

కొల్లూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : సొంత అవసరాలకు ఇసుక ఉచితంగా తీసుకు వెళ్లవచ్చునని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడంతో అక్రమార్కులు రెచ్చిపోయారు. ఒక్కసారిగా పదులకు పైగా సంఖ్యలో ట్రాక్టర్లను కృష్ణానదిలో ఇసుక నింపుకుని రవాణా చేస్తూ విక్రయాలకు తెరలేపారు. గురువారం కొల్లూరు మండల పరిధిలోని పెసర్లంక, గాజుల్లంక వద్ద కృష్ణానదిలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక నింపుకుని తెనాలి, చెరుకుపల్లి తదితర ప్రాంతాలకు తరలించి వాహనదారులు సొమ్ము చేసుకునేందుకు ఉపక్రమించారు.

అయితే, వాగులు, వం కల్లో మాత్రమే ఉచితంగా సొంత అవసరాలకు ఇసుక తరలించుకోవచ్చని నదుల్లో మాత్రం నిబంధనలు వర్తిస్తాయని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా కేవలం ఉచిత ఇసుక నినాదాన్ని వినిపిస్తూ అక్రమంగా ఇసుక తవ్వకాలు చేసి సొమ్ము చేసుకునేందుకు అక్రమార్కులు ముఖ్యమంత్రి ప్రకటనను తప్పుదారి పట్టిస్తున్నారు. పోలీసులు సైతం ఇసుక వాహనాలను అడ్డుకోమని ముందస్తుగా చెప్పడంతో మరింత రెచ్చిపోయి పెసర్లంక, గాజుల్లంక రేవుల్లో ఎక్కడబడితే అక్కడ ఇసుక తవ్వకాలు సాగించారు . మధ్యాహ్న సమయానికి పోలీసుల్లో కదలిక రావడంతో ఒక్కసారిగా రేవుల వద్దకు వెళ్లి ఇసుక రవాణా చేయవద్దంటూ వాహనదారులకు చెప్పారు. దీంతో పోలీసులకు వాహనదారులకు వాగ్వావాదం చోటు చేసుకుంది. దీంతో నిబంధనలను వివరించి ఇందుకు విరుద్ధంగా ఇసుక రవాణా జరగకూడదని పైనుంచి ఉత్తర్వులు వచ్చాయని వాహనదారులకు తెలిపారు. అయితే, నిత్యం ట్రాక్టర్లు, లారీల ద్వారా ఇసుక రవాణా జరుగుతుంటే అప్పుడు నిబంధనలు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తూ, పోలీసుల తీరును విమర్శించారు.



పెసర్లంక అరవింద వారధి వద్ద కృష్ణానదిలో ఇసుక నింపుకుంటున్న ట్రాక్టర్లు (ఫైల్)

దళారుల కనుసన్నల్లో ఇసుక రవాణా ..

ఉచిత ఇసుక విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి నిబంధనలకు విరుద్ధంగా కొందరు అక్రమార్కులు అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తూ ఇసుక రవాణాకు పాల్పడి సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకు పోలీసులు సహకారం కూడా ఉందనే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. పైగా పోలీసులే ఓ దళారీ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఇసుక దందా సాగిస్తున్నట్లుగా సమాచారం. లంక గ్రామాల్లో కొంత మంది ట్రాక్టర్లు, లారీల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న విషయం పోలీసులకు తెలిసినప్పటికీ వాటిని నిలువరించే ప్రయత్నాలు చేయడం లేదని, ఇందుకు వారి నుండి భారీగా ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి పట్టుబడిన వాహనాలు స్టేషన్‌కు తీసుకువచ్చినప్పటికీ అక్కడ అందే ముడుపుల ప్రకారం తహసీల్దార్, కోర్టులకు అప్పగిస్తున్నారని వాహనదారులు విమర్శిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన చిన్నపాటి నాయకులు కూడా ఇసుక దందా చేస్తూ పోలీసులకు ముడుపులు అందిస్తూ, తమ వాహనాలను అడ్డుకోకుండా చేసుకుంటున్నారని, ఇతరుల వాహనాలు ఇసుక రవాణా చేస్తుంటే వాటి గురించి పోలీసులకు సమాచారం ఇచ్చి పట్టిస్తున్నారనేది బహిరంగ రహస్యమని బాధిత వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణా నిలువరించి, ఉచిత ఇసుక పాలసీ సజావుగా సాగేలా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

చింతలపూడి సచివాలయాన్ని సందర్శించిన ముఖ్యకార్యదర్శి మనోజ్ జోషి

- భూ రీ-సర్వేను ఫొటో ప్రదర్శనతో వివరించిన అధికారులు

దుగ్గిరాల, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, భూవనరుల విభాగం ముఖ్యకార్యదర్శి మనోజ్ జోషి మండలం చింతలపూడిని గురువారం సందర్శించారు. తొలుత సచివాలయంలో నిర్వహించే రీ-సర్వే, ఇతర విధులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. రాష్ట్ర సర్వే, భూమి రికార్డుల సర్వే డైరెక్టర్ శ్రీకేశ్ లత్కర్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సందర్శించారు. రీ-సర్వేకు సంబంధించి వివిధ ప్రక్రియల వివరాలు తెలియజేసే ఫోటోప్రదర్శనను పరిశీలించారు. గ్రామంలో భూరికార్డుల స్వచ్ఛీకరణ, ప్రీడ్రోన్ ఫ్లైయింగ్, డ్రోన్‌ఫ్లై ఫ్లైయింగ్, గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్, రికార్డు అసిస్టేషన్, బౌండరీల నిర్ధారణ, అప్పీళ్ల పరిష్కారం, భూయజమానుల తుది వివరాల ప్రచురణ, తదితర ప్రక్రియల గురించి ఫోటోప్రదర్శన ద్వారా కలెక్టర్, జేసీ ఏ.భార్గవ్‌తేజలు వివరించారు. సర్వేకు ముందున్న ఆర్ఎస్ఆర్ భూరికార్డులు, గ్రామపటం, రీ-సర్వే, తద్వారా ఎల్‌బీఎం రికార్డులు తుదివివరాల గ్రామపటం, రీ-సర్వేకు వినియోగించిన పరికరాల ప్రదర్శనను మనోజ్‌జోషి తిలకించారు. అనంతరం ప్రియదర్శిని ఇంజనీరింగ్‌కళాశాలలో రైతులతో జరిగిన సమావేశంలో సమావేశమై రీ-సర్వేకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో రికార్డుల ప్రకారం ఉన్న విస్తీర్ణం 2 నుంచి 5 సెంట్ల వరకూ తగ్గిందని, మరికొందరు రైతులు పూర్తిస్థాయిలో తమకు భూ రికార్డులు అందాయని, వాటిని రికార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం డీఐ ఎల్ఆర్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలో జరిగిన రీ-సర్వేను పరిశీలనకు కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖలు వచ్చాయని, భూ యజమానుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారని చెప్పారు. రీ-సర్వే అనంతరం తమకు న్యాయం జరిగిందని 20నుంచి 30 మంది రైతులు చెప్పారు.. హద్దులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం వలన వివాదాలకు తావులేకుండా పోయిందని వివ రించారు. రాష్ట్ర సర్వేల్యాండ్ రికార్డ్ డిప్యూటీ డైరెక్టర్లు గోవిందరావు, కెజియాకుమారి, సీజీవీఎస్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, సర్వే ఏడీ పవన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, పార్థసారధి, గోవిందరావు, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సిన్హా, తహసీల్దార్ ఐ.సునీత, సర్పంచ్ తాడిబోయిన రామకృష్ణ, కార్యదర్శి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న మనోజ్‌జోషికి వివరిస్తున్న రాష్ట్ర భూ రికార్డు సర్వే డైరెక్టర్ శ్రీకేశ్‌లత్కర్, చిత్రంలో కలెక్టర్ తదితరులు

సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

- 'ప్రజాదర్బార్'లో వినతులు స్వీకరించిన మంత్రి లోకేశ్



వినతిపత్రం స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేశ్

తాడేపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినూత్నంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కు అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ సిబ్బందిని ఆదేశించారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపడంతో పాటు పరిష్కారమయ్యే వరకూ నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గురువారం 43వ రోజు ఉండవల్లి ప్రజా దర్బార్‌లో పలు విజ్ఞప్తులు వచ్చాయి.

- మంగళగిరి నియోజకవర్గ విజ్ఞప్తులు

కారుడ్రైవర్‌గా పనిచేస్తున్న తన ఏకైక కుమారుడిని తోటి డ్రైవర్లు కలిసి హత్య చేశారని, విచారించి నిందితులను శిక్షించాలని ఉండవల్లికి చెందిన ఏపూరి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. కుటుంబానికి ఆధారమైన కుమారుడిని కోల్పోవడంతో అనారోగ్యానికి గురయ్యానని, పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. అనారోగ్యంతో భర్త మరణించడంతో తన ఇద్దరి పిల్లల పోషణ భారంగా మారిందని ఇల్లు మంజూరు చేయడంతోపాటు స్వయం ఉపాధి కల్పించి ఆదుకోవాలని నులకపేటకు చెందిన కొండ సుశీల కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ కింద సేకరించిన తమ భూమికి వార్షిక కౌలు అందడం లేదని, విచారించి కౌలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని నిడమర్రుకు చెందిన చల్లా పెద్ద అంకమ్మరావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి కౌలు అందేలా చూస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. బి.కామ్ కంప్యూటర్స్ చదివిన తనకు ఎయిమ్స్‌లో ఉద్యోగ అవకాశం కల్పించాలని మంగళగిరికి చెందిన షేక్ మహమ్మద్ రఫి కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.

సజ్జలను ఈడ్చుకొచ్చి జైల్లో పడేయండి

- ఎమ్మెల్యే ఆనందబాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : పోలీసు విచారణకు సహకరించకపోగా కూటమి ప్రభుత్వాన్ని, చంద్రబాబు విధానాన్ని విమర్శించ డం, హద్దులు మీరి మాట్లాడటం సజ్జల రామకృష్ణారెడ్డికి తగదని, అలాంటి వ్యక్తిపై కేసు పెట్టి నోటీసులు ఇచ్చే విధానం కాకుండా, ఈడ్చుకొచ్చి జైలులో పడేయాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరులో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ, చంద్రబాబునాయుడు ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు కనుకనే, ప్రతి విషయాన్ని పారదర్శకంగా ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు. ప్రభుత్వం హద్దులు మీరుతోందని అనడంతో పాటు నోటికి వచ్చినట్లుగా చంద్రబాబుపై మాట్లాడుతున్న సజ్జల తీరుపై సామరస్యం పనికి రాదని, అలాంటి వ్యక్తి తీరును ఇప్పటికే ప్రజలు ఛీదరించుకుంటున్నారని, ఆయనపై ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా సజ్జల తన నోటిని అదుపులో ఉంచుకోని పక్షంలో చట్టపరంగా కఠినమైన శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు పాల్గొన్నారు.

డివిజన్ పరస్పర మార్పిడి వద్ద తగ్గనున్న సమయం

- పగిడిపల్లి - బొమ్మాయిపల్లి మధ్య రెండు వరుసల రైలుమార్గం
- రూ. 40.18 కోట్లకు టెండర్ పిలిచిన రైల్వే శాఖ
- ఏడాదిలోగా పూర్తి చేసేందుకు గడువు విధింపు

గుంటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, సికింద్రాబాద్ రైల్వే డివిజన్ల మధ్యన రైళ్ల పరస్పర మార్పిడి జరిగే పగిడిపల్లి జంక్షన్ వద్ద ఏడాది వ్యవధిలోనే రెండు వరుసల రైలుమార్గం నిర్మాణం జరగనుంది. గుంటూరు - బీబీనగర్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా ఈ పనిని చేపట్టనున్నారు. పగిడిపల్లి - బొమ్మాయిపల్లి మధ్యన సింగిల్ లేన్ కారణంగా దెబ్బతింటున్న రైళ్ల సమయపాలన ఈ పని పూర్తితో పరిష్కారం కానుంది. రెండు వరుసల రైలు మార్గంతో ఇక ఇక్కడ రైళ్లు నిలుపుదల చేయకుండా డివిజన్ ఎక్స్ఛేంజ్‌ని సులభతరంగా చేయొచ్చు. ఇందుకోసం రైల్వే శాఖ తాజాగా టెండర్ నోటిఫికేషన్‌ని విడుదల చేసింది. గుంటూరు - సికింద్రాబాద్ రైలు మార్గంలో పగడిపల్లి జంక్షన్ వద్ద డివిజన్ పరస్పర మార్పిడి రైళ్ల రాకపోకలకు పెద్ద అడ్డంకిగా మారింది. పగిడిపల్లి నుంచి గుంటూరు వైపునకు సింగిల్ లేన్ ఉండటం వలన ఏదైనా రైలుని సికింద్రాబాద్ వైపు నుంచి ఈ మార్గంలోకి తీసుకోవాలంటే ఎదురొచ్చే రైలుని బొమ్మాయిపల్లి వద్ద నిలిపేయాల్సిన పరిస్థితి. ఒకవేళ గుంటూరు వైపు నుంచి సికింద్రాబాద్ వైపునకు వచ్చే రైలు బొమ్మాయిపల్లి దాటి ముందుకొస్తే సికింద్రాబాద్ నుంచి గుంటూరు వైపు వెళ్లే రైలుని పగిడిపల్లిలో నిలిపేయాల్సి వస్తోంది. దీని వలన ఒక్కోసారి పావుగంట నుంచి అరగంట పాటు పగిడిపల్లి డివిజన్ ఇంటర్ చేంజ్ వద్ద నిలిపేస్తున్నారు. అక్కడి వరకు నిర్దీత సమయానికి రైళ్లు వెళుతున్నా ఆ తర్వాత సికింద్రాబాద్ చేరుకోవడానికి కనీసం అరగంట నుంచి గంటకు పైగా జాప్యం జరుగుతోంది. వీటన్నింటికి పరిష్కారమార్గంగా పగిడిపల్లి - బొమ్మాయిపల్లి మధ్యన రెండు వరుసల మార్గం నిర్మించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ పని కోసం టెండర్ నోటిఫికేషన్‌ని అప్‌లోడింగ్ చేసింది. ఈ నెల 24వ తేదీ నుంచి బిడ్డింగ్ ప్రారంభమై నవంబరు 7తో ముగుస్తుంది. మట్టిపని, మైనర్ బ్రిడ్జిలు, ఆర్‌యూబీల విస్తరణ, ప్లాట్‌ఫాంలు, సర్వీసు భవనాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, కవర్ ఓవర్ ప్లాట్‌ఫాంలు, ఎంఎస్ఈ గోడల నిర్మాణాలు, గులకరాళ్ల సేకరణ, డంపింగ్, పాత్ వే మెటీరియల్స్ సరఫరా, ట్రాక్ నిర్మాణం, లింకింగ్, పాయింట్ల అసెంబ్లీ, ఇన్‌సర్షన్, క్రాసింగ్‌లు, విద్యుద్దీకరణ, సిగ్నలింగ్ పనులన్నింటిని కలిపి రూ. 40 కోట్ల 18 లక్షల 18 వేల 35గా అంచనా వ్యయాన్ని నిర్ణయించింది. బిడ్డింగ్‌లో ఎవరు తక్కువకి కోట్ చేస్తే ఆ ఏజెన్సీకి పనిని కేటాయిస్తారు. ఎంవోయూ జరిగిన 12 నెలల్లోనే ఈ పనిని పూర్తి చేయాలన్న నిబంధనని కూడా చేర్చింది. దీని దృష్ట్యా వచ్చే ఏడాది ఆఖరుకు పగిడిపల్లి - బొమ్మాయిపల్లి డబ్లింగ్ పూర్తి అయి డివిజన్ ఇంటర్‌చేంజ్ సమస్యలు పరిష్కారమౌతాయని రైల్వే వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.05
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	135, 145,155
చికెన్ విత్ స్కిన్	260.00
చికెన్ స్కిన్ లెస్	270.00

చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రావీణ్యం సాధించాలి

- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- అంతర జిల్లాల జిమ్నాస్టిక్స్ చాంపియన్ షిప్ -24 ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు(తూర్పు), అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు క్రీడలలో ప్రావీణ్యం సాధించాలని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వ ర్యంలో సబ్ జూని యర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో స్థానిక బీ ఆర్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగే జిమ్నాస్టిక్స్ చాంపియన్ షిప్ -24 పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం నసీర్ మాట్లాడుతూ క్రీడాకారుల ఫిట్నెస్ కోసం శిక్షణ శిబిరాల్ని ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. బీఆర్ స్టేడియంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే జిమ్నాస్టిక్స్ పరికరాల కోసం ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు సాయంతో రూ.35లక్షలు కేటాయించినట్టు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సుబ్బారావు మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే పోటీలో 250 మంది క్రీడాకారులు హాజరైనట్టు తెలిపారు. గెలిచిన వారు గుజరాత్‌లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని అన్నారు. చీఫ్ కోచ్ నరసింహారెడ్డి, జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విఠల్, ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి చల్లా వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డబుల్స్ హార్స్ ఛైర్మన్ మోహన్ శ్యామ్ ప్రసాదు, రెడ్‌క్రాస్ సభ్యులు వడ్లమాని రవి పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజి వద్ద పెరుగుతున్న వరద ఉధృతి

తాడేపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎగువన ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి పెరుగు తోంది. ఎగువన ఉన్న పులి చింతల ప్రాజెక్టు ప్రధాన వాగుల నుండి 61 వేల 072 క్యూసెక్కుల వరద నీరు గురువారం ప్రకాశం బ్యారేజి వద్దకు చేరుతున్నట్టు నీటి పారుదల శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజ ర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా 60 గేట్లను 1 అడుగు, 10 గేట్లను 2 అడుగుల మేర ఎత్తి దిగువకు 57 వేల 500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తు న్నారు. అలాగే తూర్పు డెల్టా కాలువకు 3 వేల 056 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టా కాలువకు 516 క్యూసెక్కుల నీటిని వదులు తున్నట్టు జేఈ తెలిపారు. దిగువ నది ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అధి కారులు సూచించారు.

డీఎస్సీ శిక్షణకు కోచింగ్ సెంటర్ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(విద్య),అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో సాంఘిక సంక్షేమ,గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు డీఎస్సీ శిక్షణ కోసం అర్హులైన కోచింగ్ సెంటర్లనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.మధుసూధనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డి ఎస్సీ శిక్షణ కోసం ఆసక్తి ఉన్న సంస్థలు ఈ నెల 21 లోగా https://tender. apeprocurement.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు గతంలో కోచింగ్ ఇచ్చిన అనుభవం, ఇక్కడ శిక్షణ పొందిన వారిలో కనీసం 100 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొంది ఉండాలని స్పష్టం చేశారు.

డిగ్రీ 5, 6వ సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

పెదకాకాని, అక్టోబర్ 17 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆగస్టులో నిర్వహించిన డిగ్రీ 5వ, 6వ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను ఇన్‌చార్జి వీసీ ఆచార్య కే. గంగాధర రావు గురువారం విడుదల చేశారు. బీకాం, బీఏ, బీఎస్సీ బీసీఏ, బీబీఏ, బీఏ ఓఎల్ కోర్సులకు సంబంధించి ఫలితాలు వెల్లడించినట్లు పేర్కొన్నారు. 5వ సెమిస్టర్‌లో 5973 మంది విద్యార్థులకు 4095 మంది 6వ సెమిస్టర్ లో 300 మందికి 202 మంది ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. ఫలితాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఏఎన్యూ ఏసి. ఇన్ లో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అధికారి ఏ.శివప్రసాదరావు మాట్లాడుతూ ఫలితాలకు సంబంధించి విద్యార్థులకు సందేహాలు ఉంటే రివాల్యుయేషన్ చేసుకోవచ్చని సూచించారు. నవంబర్ 2లోగా రీవాల్యుయేషన్, జవాబు పత్రాన్ని పర్సనల్ వెరిఫికేషన్ చేసుకునేందుకు ఆఖరి తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పర్సనల్ వెరిఫికేషన్, రివాల్యుయేషన్ ఒక్కొక్క పేపర్ కు రూ .1490 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె. రత్నషీలామణి, తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, డిగ్రీ పరీక్షల తాత్కాలిక కోఆర్డినేటర్ ఆచార్య ఎన్. వి.కృష్ణారావు, రీసెర్చ్ సెల్ తాత్కాలిక కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్ధయ్య, పరీక్షల నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాష్ రావు, వై. రాధాకృష్ణ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో జ్యోతి వర్మకు కాంస్యం



మంగళగిరి సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గోవాలో జరుగుతున్న జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్‌లో గుంటూరుకు చెందిన మహిళా పవర్ లిఫ్టర్ పీ.జ్యోతి వర్మ కాంస్య పతకం సాధించారు. మాస్టర్స్-2 69 కిలోల బెంచిప్రెస్ విభాగంలో జ్యోతి వర్మ తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సొంతం చేసుకున్నారు. జాతీయ స్థాయి మాస్టర్స్ విభాగంలో గుంటూరు జిల్లా నుంచి ఈ ఘనత సాధించిన తొలి మహిళా లిఫ్టర్‌గా ఆమె నిలిచారు. పవర్ లిఫ్టింగ్ అసో సియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్య నారాయణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, షేక్ సందాని తదితరులు జ్యోతి వర్మకు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదం కేసులో రెండేళ్ల జైలు

గుంటూరు(లీగల్), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదం కేసులో రెండేళ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ స్థానిక ఎక్సైజ్ కోర్టు మేజిస్ట్రేట్ జి.స్పందన గురువారం తీర్పు చెప్పారు. ప్రాసి క్యూషన్ కథనం ప్రకారం, గుంటూరు పట్టణంలోని రామనామ క్షేత్రం లోని నాలుగో లైన్‌లో నివసిస్తున్న పసుపులేటి గణేశ్, ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఖాళీగా ఉన్న సమయంలో తన తండ్రి హరి శంకరరావు పట్నంబజార్‌లో నిర్వహిస్తున్న హార్డ్ వేర్ షాప్‌లో పని చేసేవాడు. 2021 అక్టోబర్ 12న హార్డ్ వేర్ షాప్‌నకు సంబంధించి ఆర్డర్ తీసుకునేందుకు గుజ్జనగుండ్ల వెళ్లాడు. ఈ క్రమంలో జేకేసీ కాలేజి రోడ్డులో బైక్‌పై వస్తుండగా, ఆర్టీవో ఆఫీసు వైపు నుంచి జేకేసీ కాలేజి వైపు అతివేగంతో వస్తున్న కారు అదుపు తప్పి గణేశ్‌ను ఢీ కొట్టింది. తీవ్రగాయాలైన గణేశ్‌ను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొం దుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై రామిరెడ్డినగర్‌కు చెందిన కారు డ్రైవరు కంప రంజన్‌పై గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం చార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ఈ కేసులో ఏపీపీ గాదె వెంకటేశ్వర్లు ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

250 బస్తాల నూకలు స్వాధీనం

కొల్లిపర, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అత్తోటలో అక్రమంగా నిల్వ ఉన్న సుమారు 250 బస్తాల నూకలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కోటేశ్వరరావు గురువారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నందివెలుగుకు చెందిన తన్నీరు శ్రీనివాసరావు అత్తోటలో సింగంశెట్టి శంకరరావు ఇంట్లో నూకలను నిల్వ ఉంచినట్లు సమాచారం రావటంతో ఏఎస్ఐ పోతురాజు, హెడ్‌కానిస్టేబుల్ రామకోటేశ్వరరావు, కానిస్టేబుల్‌లు నాగబాబు, అశోక్‌తో కలిసి తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ నూకలు పీడీఎస్ నూకలా, మామూలు బియ్యం నూకలా అని గుర్తించే పరీక్ష నిమిత్తం గుంటూరు పంపినట్లు చెప్పారు. పరీక్ష ఫలితాల అనంతరం కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

50,582 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 51,885 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 50,582 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 26,786 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరప కాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	8500	16500	334	9000	16000
నెంబరు.5	10000	13500	నెంబరు. 5	10000	13000
273	10000	13500	273	12000	12000
341	9500	15000	341	8500	17500
4884	11500	16200	4884	-	-
సూపర్ 10	-	-	సూపర్ 10	-	-
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	18500	తేజ	9000	18400
బ్యాడిగి	8000	15500	బ్యాడిగి	9000	14200
దేవనూరు డీలక్స్	9000	14500	దేవనూరు డీలక్స్	8500	15000
తెల్లకాయలు	5000	11500	తెల్లకాయలు	5000	10500

గుంటూరు సిటీ వార్తలు

● గుంటూరు తూర్పు ● పశ్చిమ

ఆర్టీసీ డ్రైవర్‌పై వేటు

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

గుంటూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు నడుపుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన డ్రైవర్‌పై డిపో అధికారులు ఎట్టకేలకు వేటు వేశారు. 'ఆర్టీసీ డ్రైవర్ సెల్‌ఫోన్ డ్రైవింగ్' అనే శీర్షికతో గురువారం 'ఆంధ్రజ్యోతి' జిల్లా సంచికలో ప్రచురితమైన కథనానికి డీపీటీవో రవికాంత్ సీరియస్‌గా స్పందించారు. డ్రైవర్‌ను వదిలేసి కండక్టర్‌పై చర్యలు తీసుకోవటంపై డిపో అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. దీనిపై డిపో అధికారులు వెంటనే డ్రైవర్‌ను విధుల నుంచి బహిష్కరించారు. మహిళా కండక్టర్‌ను విధులకు పంపించారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

గుంటూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): డిపోపరిధిలోని సమస్యలు, సలహాలు, సూచనల కోసం శుక్రవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుంటూరు-1 డిపో మేనేజర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని అమరావతి, క్రోసూరు, తుళ్ళూరు, పర్చూరు రూట్‌లలో ప్రజలు, ప్రయాణికులు 9959225420కు ఫోన్‌చేసి బస్సు వేళల్లో మార్పులు, సిబ్బంది ప్రవర్తనపై ఫిర్యాదులు, సలహాలు చెప్పవచ్చని తెలిపారు.

గుంటూరు- 2 పరిధిలోనూ..

డిపో పరిధిలోని సమస్యలు, సలహాలు, సూచనల కోసం శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ షేక్ అబ్దుల్ సలాం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని గుంటూరు- తెనాలి, గుంటూరు - విజయవాడ, గుంటూరు- హైదరాబాద్, గుంటూరు- విశాఖపట్నం రూట్లలో ప్రయాణికులు 9959225421కు ఫోన్‌చేసి బస్సు వేళల్లో మార్పులు, సిబ్బంది ప్రవర్తనపై ఫిర్యాదులు, సలహాలు చేయవచ్చని తెలిపారు.

నేడు బ్రాడీపేటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుంటూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌లైన్‌ల నిర్వహణలో భాగంగా డీ8 సెక్షన్ పరిధిలోని బ్రాడీపేట 1/14వ లైను నుంచి 4/18 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివే యనున్నట్లు సెక్షన్ ఏఈ నాగరాజకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

ఎస్‌కేబీపీఎంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు సర్టిఫికెట్ల పంపిణీ

గుంటూరు(విద్య), అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్జీవోకాలనీలోని ఎస్‌కేబీపీఎం స్కూల్లో ఎన్‌సీసీ శిక్షణ పూర్తి చేసుకున్న బాలికలకు గురువారం ఏ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శివకుమారి, ఎన్‌సీసీ చీఫ్ ఆఫీసర్ గుమ్మడి సునీలా మాధవి, ఎన్‌సీసీ అధికారి జి.సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు స్వచ్ఛత అలవాటు చేసుకోవాలి

గుంటూరు(విద్య), అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే స్వచ్ఛతను అలవాటు చేసుకోవాలని ఆదాయపు పన్నుశాఖ అదనపు కమిషనర్ ఎస్ సుప్రియారావు అన్నారు. గురువారం స్థానిక భారత్‌పేటలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. స్వచ్ఛభారత్ సాకారం కావాలంటే ప్రతి విద్యార్థి, పౌరులు ఇందులో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆదాయపు పన్ను అధికారులు జి.అరుణ్ కుమార్, నాగప్రసాద్, ఆర్ రామచంద్రరావు, పాఠశాల హెచ్ ఎం టి.సుజాత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సర్వీసుల జారీలో అవాంతరాలు లేవు

● ఆపరేషన్ ఎస్‌ఈ కేవీఎల్‌ఎన్ మూర్తి

గుంటూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): నగరంలో కొత్త అపార్ట్‌మెంట్స్, నూతన భవనాలకు విద్యుత్ సర్వీసు కనెక్షన్‌లు ఇవ్వటంలో ఎటువంటి అవాంతరాలు లేవని (ఎస్‌వోపీ) నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయాల్లో పూర్తి చేస్తున్నట్లు గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఇన్‌చార్జ్ ఎస్‌ఈ కేవీఎల్‌ఎన్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 'త్రిఫేజ్ విద్యుత్ మీటర్లు.. నో స్టాక్... ఎల్‌టీ కేటగిరీ కండక్టర్‌కు కట..కట' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి జిల్లా సంచికలో గురువారం ప్రచురితమైన కథనానికి ఎస్‌ఈ స్పందించారు. త్రీఫేజ్ విద్యుత్‌మీటర్లు, సింగిల్ ఫేజ్ మీటర్లు, ఎల్‌టీ కేటగిరీ కండక్టర్‌లు తగినంత అందుబాటులో ఉన్నాయని వివరణ ఇచ్చారు. ఎస్‌ఈ వివరణ ఇలా ఉంటే సెక్షన్ స్థాయిలో మాత్రం అధికారుల అలసత్వమో, సిబ్బంది నిర్లక్ష్యమో అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.



కలెక్టరేట్‌లో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి



వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, సీఈవో జ్యోతిబసు

భారతీయ సంస్కృతిలో ఎప్పటికీ అస్తమించని రవి వాల్మీకి

● జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

గుంటూరు సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) :భారతీయ సంస్కృతిలో ఎప్పటికీ అస్తమించని రవి వాల్మీకి అని జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఆమె ప్రసంగించారు. తొలుత జడ్పీ చైర్‌పర్సన్, సీఈవో జ్యోతిబసు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిబ్బంది ప్రసంగించారు.

● గుంటూరు డీఆర్‌డీఏ కార్యాలయంలో కూడా వాల్మీకి జయంతి నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి భారతీయ సాహిత్యంలో అత్యంత గొప్ప కవి అని అన్నారు.

రామాయణం చదవాల్సిన మహాగ్రంథం : మేయర్



వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేయర్, కమిషనర్, అధికారులు

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రామాయణం ప్రతి ఒక్కరూ చదవాల్సిన మహా గ్రంథమని, దానిని రచించిన ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభపరిణామం అని గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్ అన్నారు. గురువారం కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, ఎస్‌ఈ, ఎంహెచ్‌వో, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి గురించి తెలియని వారుండరు : ఎమ్మెల్సీ లక్ష్మణరావు

గుంటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): దేశంలో మహర్షి వాల్మీకి గురించి తెలియని వారుండరు అనడంలో అతిశయోక్తి లేదని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. రామాయణ మహా కావ్యానికి ఆయన ఆద్యుడన్నారు. మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో పాటు కలెక్టర్ నాగలక్ష్మి, డీఆర్వో పెద్ది రోజా, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మయూరి, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ వందనం, వాల్మీకి సంఘ నాయకురాలు నాగమణి, బీసీ సంక్షేమ నాయకులు, కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాంతీయ గ్రంథాలయంలో..

గుంటూరు(విద్య), అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న ప్రాంతీయ గ్రంథాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎస్ వెంకటేశ్వరరావు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాల్మీకి సంస్కృత భాషకు మొదటి కవి అని, హిందూ ఇతిహాస రామాయణాన్ని రాసి ఖ్యాతి గడించారని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలి

● కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

గుంటూరు సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించి వారు స్వయం ఉపాధిరంగాల్లో మెరుగైన అవకాశాలు పొందేలా శిక్షణ అందించాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం కలక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో స్కిల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులైన పీడీ డీఆర్డీఏ, మెప్మా, ఏపీఎస్ఎస్డీసీ డీఐసీ, ఎస్‌ఏసీ సీడాప్ నిడ్ క్యాప్, జిల్లా ఉపాధి శాఖల అధికారులు నిర్మాణ రంగం, ఆటో మొబైల్, ఐటీ, జ్యుయలరీ, అగర్‌బత్తి అసోసియేషన్, లెదర్ పరిశ్రమల రంగాల ప్రతినిధులతో యువతకు ఉపాధి అవకాశాలు అందించే అంశాలపై సమీక్ష నిర్వహించారు. సీడాప్‌తో కలసి నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో జాబ్‌మేళాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని శిక్షణకు హాజరయ్యే దూరప్రాంతాల యువతకు వసతి సౌకర్యం కల్పిస్తామని జిల్లా ఉపాధి అధికారి రమాదేవి తెలిపారు. అగర్‌బత్తి అసోసియేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎక్కువ మందికి తక్కువ ఖర్చుతో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వంలో అమరావతి క్యాపిటల్ రీజన్‌లో నిర్మాణ సర్వే రంగాలకు ఎక్కువ డిమాండ్ ఉందని, నిర్మాణ రంగంలో తాపీ పని, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, కార్పెంటర్, పీవోపీ, ఫాల్ సీలింగ్‌లలో యువతకు శిక్షణ ఇచ్చి యువతకు ఉపాది కల్పించాల్సి ఉందన్నారు. అలాగే మంగళగిరి చేనేత పరిశ్రమ దేశవ్యాప్తంగా పేరు గాంచిందని అక్కడ క్లస్టర్స్ ఏర్పాటు చేసి ఎలాంటి వృత్తి నైపుణ్యం గల వారు కావాలో, వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలో, వారి జీవనోపాధి ఎలా ఉంటుందో ఆలోచించి ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను తయారు చేయాలన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాల లో స్కిల్ హబ్స్ ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కింద యువతకు బేసిక్ అడ్వాన్స్ ట్రైనింగ్ అందించాలన్నారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ టి. విజయలక్ష్మి, జిల్లా ఉపాధి అధికారి వి.రమాదేవి, డీఎస్ డీవో కె.సంజీవరావు, స్కిల్ డెవలప్మెంట్ అడిషనల్ మేనేజర్ ప్రసన్నకుమార్. ఏడీ ఎస్‌ఏసీ వి.నరసింహారావు, డిస్ట్రిక్ట్ మేనేజర్ సీడాప్ బి.శివరామిరెడ్డి, నాగవంశీ, వివిధ ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు ఏ కల్యాణ్, ఎస్‌కే బాబు, ఎస్‌కే ధరణ్, జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు.

సజ్జల రామకృష్ణారెడ్డిని అరెస్టు చేయాలి

● బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ శర్మ



గుంటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో సలహాదారుగా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డిని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ పై దాడి, చంద్రబాబు ఇంటిపై దాడి తదితర కేసుల్లో కుట్రదారుడిగా చేసి కచ్చితంగా అరెస్టు చేయాల్సిందేనని టీడీపీ జిల్లా సీనియర్ నేత, బ్రాహ్మణ చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌శర్మ డిమాండ్ చేశారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళగిరి పోలీసులు సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన గురువారం పోలీసుల ముందు మంది మార్బలంతో హాజరయ్యారు. పోలీసు విచారణలో ఎక్కడా వారికి సహకరించకుండా అహంకార ధోరణి ప్రదర్శించారు. దీనిపై పోలీసులు సమగ్రంగా విచారణ చేయాల్సిందేనని కోరారు. పార్టీ ఆఫీసు, చంద్రబాబు నివాసం, లోకేశ్‌పై దాడులు కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి సూచనలు మేరకు సజ్జల రామకృష్ణారెడ్డి వైసీపీ శ్రేణులతో అమలుపరిచారని స్పష్టం చేశారు. తమిళనాడులో మాజీ ముఖ్యమంత్రి జయలలితకు శశికళ ఎలా వ్యవహరించారో అలానే జగన్‌కి సజ్జల వ్యవహారాలు చక్కదిద్దేవాడని ఆరోపించారు. పోలీసులు మొక్కుబడిగా విచారణ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.



సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాసమస్యలు పరిష్కరించే బాధ్యత సచివాలయ సిబ్బందిదే

● 21వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

● ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి సచివాలయపరిధిలోనూ ప్రజలకు సమస్యలు లేకుండా చూసే బాధ్యత సచివాలయ సిబ్బందిదేనని గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. గురువారం తమ క్యాంప్ కార్యాలయం లో 21వ డివిజన్ సచివాలయం సిబ్బందితో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 21వ డివిజన్‌లో ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని తాను డివిజన్ పర్యటనకు వచ్చినప్పుడు ఈ సమస్యలే తనకు స్వాగతం పలికాయని అన్నారు. పారిశుధ్య సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ డివిజన్‌లో పెన్షన్ లేని వారిని గుర్తించాలని, త్వరలో కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతున్నందున అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్, పథకాలు అందేవిధంగా చూసే బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు.

ఎస్‌పీఎస్‌లో మొబైల్ సైన్స్ ప్రదర్శన

గుంటూరు(విద్య), అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య స్కూల్లో ఏర్పాటు చేసిన మొబైల్ సైన్స్ ప్రదర్శనశాలను ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు గురువారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సీసీఎంబీ(సెంటర్‌ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యూలర్ బియాండ్), విశ్వేశ్వరయ్య సైన్స్ మ్యూజియం సంయుక్తంగా దీనిని ఏర్పాటు చేసినట్లు లక్ష్మణరావు వెల్లడించారు. ఇందులో జన్యు సంబంధ వ్యాధులు, ఉత్పరివర్తనం వల్ల వచ్చే వ్యాధులు, మానవ జీవిత విశేషాలతో కూడిన ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ లేళ్ళ కృష్ణవేణి, జేవీవీ నాయకులు బి.ప్రసాద్, టీఆర్ రమేష్, ఎండీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరపై పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్స్ విక్రయం : డీఎస్‌వో

గుంటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతుబజార్లు, హోల్‌సేల్ దుకాణాల్లో తక్కువ ధరకే పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి పీ కోమలి పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పామాయిల్ లీటర్ ప్యాకెట్ రూ. 110కి, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124 చెల్లించి తీసుకోవచ్చన్నారు. గుంటూరు నగరంలోని ఆర్‌టీసీ బస్టాండ్, చుట్టుగుంట రైతుబజార్‌తో పాటు పట్నం బజారులోని 11 హోల్‌సేల్ వంటనూనెల దుకాణాల్లో వీటి విక్రయాలు మొదలయ్యాయన్నారు. వినియోగదారులు రేషన్‌కార్డు తీసుకొని వెళ్లి మూడు పామాయిల్ ప్యాకెట్లు, ఒక సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్‌ని కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

జస్టిస్ అంబటి లక్ష్మణరావుకు ఘన నివాళి

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): జస్టిస్ అంబటి లక్ష్మణరావు మృతికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సంతాపం తెలిపారు. భారతదేశ న్యాయవ్యవస్థకు వారు చేసిన సేవలు అమూల్యమైనవి వారి నిజాయితీ, క్రమశిక్షణ, నైతిక విలువలు నేటి యువతకు ఎంతో ఆదర్శనీయమన్నారు. జనచైతన్య వేదిక నిర్వహించిన ఎన్నికల నిఘా వేదికల్లో, మద్య నియంత్రణ ఉద్యమంలోనూ జస్టిస్ లక్ష్మణరావు కీలకపాత్ర పోషించారన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో వెల్లలూరు గ్రామంలో బెల్ట్ షాపుల నిర్మూలనకు గొప్ప కృషి చేశారన్నారు. జస్టిస్ డాక్టర్ లక్ష్మణరావు పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఆసక్తికరంగా నారా చంద్రబాబు నాటకోత్సవాలు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అభినయ థియేటర్ ట్రస్ట్, ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రెండో రోజున కొనసాగాయి. [illegible]

జీఎంసీ లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

గుంటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ చెత్తతరలింపు వాహనం ఢీకొని ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన గురువారం అమరావతిరోడ్డులో జరిగింది. [illegible]

ఆటోనగర్ అభివృద్ధికి సహకరించాలి : నసీర్



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (కార్పొరేషన్), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు ఆటోనగర్లో ఇంకా మౌలిక సదుపాయాలు కల్పన జరగలేదని, ఆటోనగర్ అభివృద్ధికి మున్సిపల్ కార్పొరేషన్ కూడా సహకరించాలని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులుని కలసి నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే నసీర్ చర్చించారు. ఆటోనగర్లో పన్నుల రూపంలో వసూలు చేసిన 6 కోట్ల రూపాయలు కార్పొరేషన్‌కి చెల్లించామని వాటితో శానిటేషన్, పైపులైన్లు,డ్రైన్లు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించవలసిందిగా మున్సిపల్ కమిషనర్‌ని కోరారు ఈ విషయంపై శనివారం సాయంత్రం 4గంటలకు ఏపీఐఐసీ మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వ హిస్తామని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

బీసీలకు కవచం 'బీసీ రక్షణ చట్టం' : వేములకొండ



ఎన్టీఆర్, పూలే విగ్రహాలకు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

గుంటూరు కార్పొరేషన్, అక్టోబరు 17(ఆంధ్ర జ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో బీసీలకు రక్షణ చట్టం విధివిధా నాలపై బీసీ మంత్రులు సమావేశమవ్వడం హర్షణీయమని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఆధ్వర్యం లో అన్న ఎన్టీఆర్, మహాత్మా జ్యోతీరావు పూలె విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య, బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లె ఈశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల చిన్నకొండలరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మేటి మురళి, జిల్లా నిర్వాహక కార్యదర్శి గట్టి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్, నక్కల అగస్టీన్, బొబ్బిలి రామారావు, బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): లీలావతి మెమోరియల్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక గోరంట్ల, నెక్స్‌జన్ పాఠశాలలో జరుగుతున్న అండర్-15 బాల, బాలికల రాష్ట్ర చదరంగపు పోటీలు గురువారంతో ముగిశాయి. పోటీల్లో బాలుర విభాగంలో కాకినాడకు చెందిన ఎస్ వై ఎస్ గంగాధర్, బాలికల విభాగంలో తిరుపతికి చెందిన వి.త్రిపురాంబిక ప్రథమ స్థానంలో నిలిచారు. ముగింపు కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఛైర్మన్ కేవీవీ శర్మ, స్టేట్ ఆర్గనైజేషన్ కార్యదర్శి జాయింట్ సెక్రటరీలు ఫణికుమార్, రాజీవ్, పాఠశాల ప్రిన్సిపాల్ సుధీర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో తొలి నాలుగు స్థానాలను కైవసం చేసుకున్న క్రీడాకారులు జాతీయ పోటీల్లో పాల్గొంటారని టోర్నమెంట్ డైరెక్టర్ వైవీకే చక్రవర్తి తెలిపారు.



గుంటూరులోని లాడ్జి సెంటర్‌లో గురువారం మాజీ ప్రొఫెసర్ సాయిబాబాకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు బి.కొండారెడ్డి, పోతురాజు, యోహాను (ప్రగతిశీల కార్మిక సమాఖ్య) [illegible] - గుంటూరు (ఆంధ్రజ్యోతి)


దేశంలో బీజేపీతోనే అద్భుతమైన పాలన : వల్లూరు

గుంటూరు సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): దేశంలో బీజేపీ మాత్రమే అద్భుతమైన పాలన అందిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ అన్నారు. [illegible]

సాగర్ నుంచి నీటి విడుదల

● దిగువకు 4 క్రస్ట్‌గేట్ల ద్వారా..

మాచర్లటౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ 4 క్రస్ట్‌గేట్ల ద్వారా అధికారులు గురువారం నీటిని విడుదల చేశారు. 4 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 32400 క్యూసెక్కుల నీటిని దిగువకు పంపుతున్నారు. కాగా సాగర్ నీటి మట్టం 590 అడుగులు ఉంది. ఇది 312.04 టీఎంసీలకు స



క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

మానం. కుడి కాల్వ ద్వారా 8067, ఎడమ కాల్వ ద్వారా 6173, ప్రదాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29476, క్రస్ట్‌గేట్ల ద్వారా 32400, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్‌ఎల్‌సీ ద్వారా 400 మొత్తం ఔట్‌ఫ్లో 78916 క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో 78916 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

షూటర్ ముఖేష్‌కు సత్కారం



నేలవల్లి ముఖేష్‌ను సత్కరిస్తున్న కేఎల్‌యూ వీసీ డాక్టర్ సారధివర్మ

తాడేపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): జూనియర్ ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ తరపున పాల్గొని ఐదు బంగారు పతకాలను సాధించిన షూటర్ నేలవల్లి ముఖేష్‌ను కేఎల్‌యూ వీసీ డాక్టర్ జీ పార్థసారధివర్మ సత్కరించారు. వర్సిటీలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ తమ విద్యార్థి అయిన ముఖేష్ ఇటీవల పెరూ దేశంలోని లిమాలో జరిగిన ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చూపారన్నారు. వర్సిటిలో సీఎస్ఐటీ మూడో సంవత్సరం చదువుతున్న ముఖేష్ ఆరు విభాగాల్లో జాతీయ జట్టుకు ఎంపికై 10 పతకాలకు పోటీపడగా ఐదు బంగారు పతకాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోవీసీలు డాక్టర్ ప్రసాద్, వెంకటరామ్, రాజశేఖర్‌రావు, రిజిస్ట్రార్ సుబ్బారావు, డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కే హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్
సమయపట్టిక మార్పు

● 18వ తేదీ నుంచి రాత్రి 10.55కే గుంటూరుకు రాక
● తిరుపతికి వేకువజామున 5.55కే చేరిక

గుంటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నెంబరు. 12734 లింగంపల్లి - నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌ని పాత సమయపట్టికలోనే నడిపేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ రైలు షెడ్యూల్‌ని ఇంచుమించు ఏడాది క్రితం మార్చినప్పటి నుంచి అర్ధరాత్రి దాటాక గుంటూరుకు వస్తున్నది. ఇక తిరుపతి చేరేసరికి ఉదయం 8 గంటల సమయం అవుతుండటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం(ఈ నెల 18వ తేదీ) నుంచి షెడ్యూల్‌ని మారుస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ఇక నుంచి నిత్యం సాయంత్రం 5.30 గంటలకు లింగంపల్లిలో బయలుదేరి సికింద్రాబాద్‌కు 6.05కి వచ్చి 6.10కి బయలుదేరుతుంది. ఈ రైలు నల్గొండకు రాత్రి 7.37కి, మిర్యాలగూడకు 8.04కి, నడికుడికి 8.34కి, పిడుగురాళ్లకు 8.54కి, సత్తెనపల్లికి 9.22కు, గుంటూరుకు 10.55కి వస్తుంది. గుంటూరులో 10 నిమిషాల హాల్టింగ్ అనంతరం రాత్రి 11.05కి బయలుదేరి తిరుపతికి మరుసటి రోజు వేకువజామున 5.55కి చేరుతుంది. మారిన షెడ్యూల్ ప్రయాణీకులకు ఉపయోగకరంగా ఉంటుందని గుంటూరు డీఆర్ఎం ఎం రామకృష్ణ తెలిపారు.

నిర్దేశించిన విధానాలు పాటిస్తేనే
రైతులకు అధిక లాభాలు

-డీఏఓ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు

గుంటూరు సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నిర్దేశించిన విధి విధానాలు తప్పనిసరిగా పాటించడం వలన రైతులకు నాణ్యమైన ఉత్పత్తి లభించి అధిక లాభం పొందడంతో పాటు సుస్థిర వ్యవసాయానికి దోహద పడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కృషి భవన్‌లో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల వ్యవసాయ అధికారులకు ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ ముఖ్యఉద్దేశం వ్యవసాయ అధికారులు కచ్చితంగా అర్థం చేసుకుంటేనే కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తామని అన్నారు. ఎంపిక చేసిన రైతులకు ఇండి గ్యాప్ సర్టిఫికేషన్‌పై పూర్తి అవగాహన కల్పించాలని, తద్వారా వారికి ఎన్నో మెరుగైన అవకాశాలు దక్కుతాయని అన్నారు. ఈ విధానంలో ప్రతి మండలంలో 5 నుంచి 6 మంది రైతులను డివిజన్ స్థాయిలో ఒక ఎఫ్ పీ వో కు అనుసంధానం చేసి, వారు పండించిన ఉత్పతుల నాణ్యతను ఎన్ ఏ బీ ఎల్ గుర్తింపు కలిగిన ల్యాబ్‌ల ద్వారా పరీక్షించి స్కోప్ సర్టిఫికేట్ జారీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బాలు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



రంగు వేయని బెల్లంతో తయారుచేసిన నల్ల జిలేబి



తెనాలిలో తయారుచేసే బెల్లం జిలేబి



తరాలు మారినా.. తరగని
తియ్యదనం

● నోరూరించే తెనాలి బెల్లం జిలేబి
● ఆరు దశాబ్దాల నుంచి తెనాలికి ప్రత్యేకం
● దేశ విదేశాల్లోని జిలేబి ప్రియుల కోసం ఇక్కడి నుంచి పార్సిల్స్
● ఒక వీధికే జిలేబి కొట్ల బజారుగా పేరుతెచ్చిపెట్టి...

తెనాలి... ఈ పట్టణం పేరు వినగానే సినీ, నాటకరంగ కళాకారులు, స్వాతంత్రోద్యమ వీరులు గుర్తొస్తారు. అయితే మూడు కాల్వలు ప్రవహించే తెనాలికి ఆంధ్రాప్యారిస్ అనికూడా మరో ప్రత్యేకమైన పేరుంది. అయితే తెనాలికే ప్రత్యేకతను తెచ్చిపెట్టిన వంటకం ఏదంటే మాత్రం తెనాలి పట్టణవాసులకే కాకుండా దేశ, విదేశాల్లోని వారికి గుర్తొచ్చేది బెల్లం జిలేబి. ఇది ఎంతగానంటే ఆ పదం నోటి వెంట వచ్చిందంటే చాలు... నోరూరిపోవాల్సిందే. స్వచ్ఛమైన రంగు లేని బెల్లం, రంగు వేసిన బెల్లం వంటివాటితో రెండు రకాలుగా తయారు చేస్తుండటంతో జిలేబి ప్రియులకు జిహ్వాచాపల్యం తీరిపోయినట్టే.

తెనాలి, అక్టోబరు 17, (ఆంధ్రజ్యోతి): మినప పప్పు, బియ్యపు పిండి, మైదాను ఉపయోగించి జిలేబీ చుట్టలు తయారు చేయటం ఇక్కడి ప్రత్యేకత. ముందురోజే పిండి సిద్ధం చేసుకుని నిల్వ ఉంచాల్సి రావటంతో అన్ని ప్రాంతాల్లో బెల్లం జిలేబీని తయారు చేయటానికి ఆసక్తి చూపరు. ఎక్కువ శాతం పంచదార జిలేబీనే తయారు చేస్తుంటారు. కనీసం 8 గంటలు పిండి నిల్వ ఉండాల్సి ఉండటం, ఒక రోజులో ఎంతమంది కొనుగోలు చేస్తారనేది తేలని విషయం కావటంతో మిగిలిన ప్రాంతాల్లో ఇది ప్రాచుర్యం పొందలేదు. అయితే తెనాలి జిలేబీకి 60 ఏళ్ళ చరిత్ర ఉండటం, స్థానికులే కాకుండా దేశంలోని ఇతర పట్టణాలు, నగరాల నుంచి వచ్చినవారు కూడా తప్పనిసరిగా కొనుగోలు చేస్తారు. దీంతో ఇక్కడి జిలేబీకి మంచి డిమాండ్ ఉండటంతో భారీ స్థాయిలో తయారు చేస్తుంటారు. ఎప్పుడు చూసినా వేడిగా జిలేబీ లభించటానికి ఆ డిమాండే కారణం కూడా. తెనాలి వచ్చారంటే జిలేబీ తీసుకోకుండా ఇతర ప్రాంతాలవారు వెళ్లరంటే అతిశయోక్తి కాదు. అయితే దీని జిహ్వాచాపల్యం ఇక్కడితో ఆగకుండా విదేశాలకూ పాకింది. అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలకు ఇక్కడి నుంచి పార్శిల్స్ కూడా వెళతాయంటే తెనాలి జిలేబీకి ఎంతటి ప్రాముఖ్యత ఉందనేది అర్థమవుతుంది. కరోనా ముందు తెనాలి పట్టణంలో 50కిపైగా జిలేబి దుకాణాలుంటే, ప్రస్తుతం 20కి తగ్గాయి. అయితే దీని ఆదరణ మాత్రం తగ్గలేదు. తెనాలిలోని సత్యన్నారాయణ టాకీస్ ఉన్న రోడ్‌లఈ జిలేబీ దుకాణాలు ఉండటంతో ఈ రోడ్డుకు జిలేబీ కొట్ల బజారుగా పేరు మారిపోయింది. వాస్తవానికి ఈ రోడ్ పేరు యాకూబ్ హుస్సేన్ రోడ్. అయితే జిలేబి దుకాణాలు పెద్ద సంఖ్యలో ఉండటంతో ఆ పేరునుకాస్తా జిలేబికొట్ల బజారుగా జనం మార్చేశారు. రోజుకు ఒక్కో దుకాణంలో 50 నుంచి 80 కిలోల జిలేబీ అమ్మకాలు జరుగుతుంటాయని చెబుతారు. ఒక్క నెలలో రూ. 12 లక్షల నుంచి రూ. 15 లక్షల వ్యాపారం ఒక్క జిలేబి అమ్మకాలపైనే సాగుతుందంటే జిలేబీ ప్రియులు ఎంతమందున్నారనేది అర్థమవుతుంది.

జిలేబీ తయారీకి సంబంధించి సమయం, శ్రమ తగ్గించే యంత్రాలు చాలానే వచ్చినా ఇక్కడ మాత్రం ఎటువంటి పరికరాన్ని వాడకుండా, ప్రత్యేకంగా తయారు చేయించిన దవళ వస్త్రంలాంటి దానిలో పిండివేసి, దానికున్న రంధ్రం ద్వారా జిలేబీ చుట్టలు నూనెలో వేసి తయారు చేస్తుంటారు. ఇక్కడి జిలేబీకి అంతటి ప్రత్యేకత రావటానికి ఇవన్నీ కారణమయితే, బెల్లంకూడా ఒక ప్రత్యేకమే. నోరూరించే జిలేబీ రోజూతిన్నా వెగటు లేకుండా జనం ఆదరించటానికి దీని తయారీనే ఓ ప్రత్యేకం. పైగా బెల్లంతో తయారు చేయటంతో ఐరన్ పోషకాల వంటి ఆరోగ్యకర లక్షణాలు కూడా దీని సొంతమనేది స్థానికులు చెప్పేమాటే. అదీ తెనాలి బెల్లం జిలేబీ చరిత్ర. మీకూ నోరూరిపోతుందా! అయితే వెంటనే మీది తెనాలి... మాది తెనాలే అంటూ తెనాలి బాట పట్టాల్సిందే.

సుమారు 100 సంవత్సరాల నుంచి జిలేబి వంటకం ఇక్కడ తయారీలో ఉందనే ప్రచారం ఉంటే, ఇప్పటి తరం చెబుతున్న ఆధారాల ప్రకారం మాత్రం ఆరు దశాబ్దాల నుంచి బెల్లం జిలేబి తయారీ ఉందని చెబుతున్నారు. 1965లో తొలిసారి చీమకుర్తి సుబ్బయ్య అనే వ్యక్తి రంగులేని బెల్లం జిలేబీని ఆ రోజుల్లోనే తయారు చేశారనేది నానుడి. రంగు లేకుండా నల్లగా ఉండటంతో కంటికి తినాలనిపించేలా లేకపోవటంతో 1972లో బొట్లగుంట్ల రామయ్య అనే వ్యక్తి రంగు వేసిన బెల్లంతో నోరూరించేలా జిలేబీని తయారు చేసేవారని చెబుతుంటారు. అయితే రంగు వేసినా కర్నాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించుకున్న బెల్లాన్ని ప్రస్తుతం వాడుతున్నామని వ్యాపారులు చెబుతుంటారు.

అమరావతిలో నేషనల్ గేమ్స్‌కు కృషి

◆ మంగళగిరి స్టేడియంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు ◆ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో ఎంపీ కేశినేని



క్రీడా జెండా ఎగురవేస్తున్న ఎంపీ చిన్ని, పక్కన ఎమ్మెల్యే నరేంద్ర, వీసీ గంగాధర్ రావు తదితరులు



పెదకాకాని, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని ప్రాంతంలో 2027లో నేషనల్ గేమ్స్ నిర్వహణకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో గురువారం 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్-2024 గేమ్స్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆయన ఏపీ అథ్లెటిక్స్ అసోసియేషన్ పతకాన్ని ఆవిష్కరించి క్రీడాకారుల నుంచి గౌరవ వందన స్వీకరించిన అనంతరం ప్రసంగించారు. క్రీడలను ప్రోత్సహించడానికి చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారన్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో డిసెంబరు నుంచి జనవరి వరకు ప్రతి గ్రామంలో క్రీడా సంబరాలు నిర్వహిస్తామన్నారు. గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాలనే క్రీడా సంబరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి స్టేడియాన్ని శాప్ తరపున అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మంగళగిరిలోని క్రికెట్ స్టేడియాన్ని ఏడాదిన్నర లోపు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ స్టేడియంలోనే క్రీడాకారులకు ఉపయోగపడేలా స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడలపై పిల్లల్లో ఆసక్తి పెరిగితే ఇంటర్‌నెట్, సోషల్ మీడియాకి దూరంగా ఉంటారన్నారు. శాప్ చైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను నిర్లక్ష్యం చేసిందన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా వదిలేసిన క్రీడా వికాస కేంద్రాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ వైస్ చైర్మన్, ఎండీ పి.ఎస్.గిరీష్, ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మనోజ్ కే అరోరా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గంగాధరరావు, రెక్టార్ కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



నందిగం బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

హత్య కేసు వివరాలు సమర్పించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశం

అమరావతి, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మరియమ్మ అనే మహిళ హత్య కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ దాఖలు చేసిన పిటిషన్ గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ కేసు పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశిస్తూ.. విచారణను వారం రోజులు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కె కృపాసాగర్ గురువారం ఉత్తర్వులిచ్చారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెలగపూడి గ్రామానికి చెందిన మరియమ్మ 2020 డిసెంబర్ 27న హత్యకు గురైంది. ఆమె కుమారుడి ఫిర్యాదు ఆధారంగా తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో నందిగం సురేశ్‌ను 78వ నిందితుడిగా చేర్చారు. ఈ కేసులో పోలీసులు ఇటీవల ఆయన్ను అరెస్ట్ చేశారు. బెయిల్ పిటిషన్‌ను గుంటూరు ప్రత్యేక కోర్టు కొట్టివేయడంతో.. సురేశ్ హైకోర్టును ఆశ్రయించారు.

వైద్యాధికారి ఆత్మహత్యాయత్నం

ఉన్నతాధికారుల ఒత్తిడి కారణమని ఆరోపణ



చికిత్స పొందుతున్న డాక్టర్ కమలాకర్‌రావు

వినుకొండ టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉన్నతాధికారుల ఒత్తిడి తట్టుకోలేక ఈపూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ టి.కమలాకర్‌రావు ఆత్మహత్యకు యత్నించాడు. వినుకొండ ప్రభుత్వాస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నాడు. తనకు వైద్యశాల బాధ్యతలు వద్దని ఉన్నతాధికారులకు చెప్పినా సీనియర్ అని ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ఆరోగ్యశ్రీ డీఈవో అనంతకిశోర్ మాటలు నమ్మి ఆస్పత్రి నిధుల నుంచి కమలాకర్‌రావు రూ.లక్ష ఇచ్చారు. ఆ సొమ్ము ప్రభుత్వానికి చెల్లించాలని, క్షమాపణ పత్రం రాసివ్వాలని అనంతకిశోర్‌ను అడగ్గా ఆయన నిరాకరించాడు. ఈ విషయాన్ని తన బంధువైన డీసీహెచ్‌వో రంగారావుకు అనంతకిశోర్ తెలిపాడు. దీంతో డీసీహెచ్‌వో వైద్యశాలను సందర్శించి లేని పోని వంకలతో కమలాకర్‌రావుపై విధులకు సంబంధించి ఒత్తిడి పెంచారు. ఇదే సమయంలో ఆస్పత్రిలోని ఫార్మాసిస్టు కక్షకట్టి అనంతకిశోర్‌తో కలిసి నిత్యం వేధిస్తుండేవారని కమలాకర్‌రావు వాపోయారు. అనంతకిశోర్‌కు చెల్లించిన నగదు రికవరీ కాకాపోతే తన ఉద్యోగం పోతుందని, రూ.40 లక్షల అప్పులున్నాయని ఆందోళన, వేధింపులతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కమలాకర్‌రావు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కోఆర్డినేటర్(డీసీహెచ్‌వో) రంగారావును వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

సచివాలయ డిస్పెన్సరీలో గుండెపోటు నివారణ ఇంజెక్షన్లు

అమరావతి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): అమరావతిలోని రాష్ట్ర సచివాలయ సివిల్ డిస్పెన్సరీలో గుండెపోటు నివారణ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయని డిస్పెన్సరీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హదస్సా తెలిపారు. సచివాలయ ఉద్యోగులు అత్యవసర సమయాల్లో ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని గురువారం ఓ ప్రకటనలో కోరారు.

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్టు

సత్తెనపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రంగాకాలనీకి చెందిన రాగినూతల కరుణపై హత్యాయత్నం చేసిన కేసులో నిందితులైన పాలమాను పూర్ణచంద్రరరావు, పల్లపు అంకమరావులను అరెస్టు చేసినట్టు సత్తెనపల్లి డీఎస్పీ ఎం హనుమంతరావు తెలిపారు. గురువారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు ప్రకటించారు. సహజీవనం చేస్తున్న భారతీ అనే మహిళను పూర్ణచంద్రరరావు కొట్టడంతో ఆమె కన్పించకుండా వెళ్లిపోగా ఆమె విషయం తల్లి కరుణమ్మకు తెలుసని పూర్ణచంద్రరావు కత్తితో ఇష్టం వచ్చినట్లు గాయపరిచాడు. ఆ తర్వాత స్నేహితుడైన పల్లపు అంకమరావుతో కలిసి బైక్‌పై పరారయ్యాడు. కేసు విచారణలో నిందితులు ఇద్దర్నీ గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని డీఎస్పీ తెలిపారు. తనకు ప్రాణహాని ఉందని కరుణమ్మ ఫిర్యాదు చేసిందని నిందితులపై రౌడీషీట్లు తెరుస్తామన్నారు. నిందితులను అరెస్టు చేసినపట్టణ ఎస్ఐ సంధ్యారాణిని, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.



నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ హనుమంతరావు

వైసీపీకి.. పచ్చధనం

(మొదటి పేజీ తరువాయి)

పచ్చని మొక్కలను భారీగా కొనుగోలు చేయించి కార్యక్రమాల ప్రాంగణాలను అలంకరింపచేసేవారు. ఈ వ్యవహారాల్లో వైసీపీ నేతలు, అధికారులు కలిసి రూ.కోట్ల నిధులు దోచేశారన్న విమర్శలు ఉన్నాయి.

కొన్నారు.. కొట్టేశారు

ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి హోదాలో జగన్ తెనాలి వచ్చినప్పుడు రెండు గంటల కార్యక్రమానికి రూ.3.8 లక్షల విలువైన మొక్కలను మున్సిపాలిటీ కొనుగోలు చేసింది. కార్యక్రమం తర్వాత వాటిని పట్టణంలోని పార్కుల్లో నాటలేదు. 80 శాతం మొక్కలు దగ్గర్లోని నర్సరీలకు అమ్మేశారు. రూ.3.8 లక్షలకు బిల్ చేయించి నేతలు జేబులో వేసుకున్నారు. అంటే కొన్నా, అమ్మినా డబ్బే. కొనడానికి రూ.3.8 లక్షలు ఖర్చయితే, అమ్మిన మొక్కల తాలూకు రూ.2.4 లక్షల వరకు అదనపు ఆదాయం వచ్చినట్లు సమాచారం. ఇది ఒక్క తెనాలిలోనే కాదు. పొన్నూరు, రేపల్లె, బాపట్ల, గుంటూరు కార్పొరేషన్, ఒకటి కాదన్నట్లు అన్ని చోట్లా దోపిడీ తంతే. అయితే మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీల్లో ఈ దోపిడీకి లెక్కేలేదనేది అధికారుల మాటే. కొన్నట్లు బిల్లులు చూపినా తర్వాత మొక్కలు చూపాలని, అమ్మేస్తే ఎలాగని మున్సిపల్ సిబ్బంది నిలదీసినా పట్టించుకోకుండా వైసీపీ నేతలే కొందరు అమ్మేసుకున్నారని చెబుతున్నారు. తెనాలి, పొన్నూరు వంటి మరికొన్ని మున్సిపాలిటీల్లో పార్కుల నిర్వహణ చూసే ఉద్యాన విభాగంలో పనిచేసే సూపర్‌వైజర్‌లు, ఇతర సిబ్బంది అమ్ముకున్న పరిస్థితీ ఉంది.

సుందరీకరణలో చేతివాటం..

పట్టణ, నగర ప్రజలకు కాస్తంత ఆహ్లాదాన్ని పంచేది, యాంత్రిక జీవనంలో జనం సేద తీరేది పార్కుల్లోనే. అలాంటి పార్కుల అభివృద్ధి, పచ్చదనం కోసం ప్రభుత్వం భారీగా వివిధ విభాగాల నుంచి మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేస్తోంది. పట్టణ సుందరీకరణ పేరుతో డివైడర్లపై, పార్కుల్లో మొక్కలు నాటేందుకు ఖరీదైన మొక్కలను కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల తెనాలి-విజయవాడ నాలుగు లైన్ల రహదారి మధ్య డివైడర్‌పై మొక్కలు నాటేందుకు రూ.25 లక్షలను మంజూరు చేసే అంశాన్ని కౌన్సిల్ ఆమోదించింది. దీనికి సంబందించి మొక్కలను కొనుగోలు చేసి రెండు లారీల్లో తెచ్చారు. వాటిలో కొన్నిటిని మాత్రమే పెట్టారు. మిగిలినవాటిలో కొన్నిటిని వాటర్‌వర్క్స్ ప్రదేశంలో పెట్టారు. వీటిలో చేతివాటం ఎంతనేది లెక్కలు చూడాల్సిందే. ఇదే తరహాలో మరికొన్ని మున్సిపాలిటీల్లో పార్కుల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ నిధులు అక్రమార్కుల జేబుల్లోకి వెళుతున్నాయి. తాడేపల్లి, మంగళగిరి మున్సిపాలిటీల్లో సుందరీకరణ పేరుతో గత వైసీపీ సర్కారు ఉన్నప్పుడు రూ.68 లక్షలు కేటాయించి, వాటిలో ఎన్ని మొక్కలు తెచ్చారో! ఎన్ని నాటారో కూడా లెక్కలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా తెనాలి వంటి కొన్ని మున్సిపాలిటీల్లో ఇంకా వైసీపీకి చెందిన కిందిస్థాయి నాయకులే మున్సిపల్ పనుల్లో, మొక్కల కాంట్రాక్ట్‌ల్లో చక్రం తిప్పుతూ నిధులు దోచేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.



స్వర్ణకారుల కల నెరవేర్చిన నారా లోకేశ్

● కార్పొరేషన్ ఏర్పాటుపై సర్వత్రా హర్షం



మంత్రి లోకేశ్‌ను సత్కరిస్తున్న స్వర్ణకారులు

తాడేపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకారులను ఆదుకుంటామని మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి లోకేశ్ నిలబెట్టుకున్నారు. దాదాపు 60 ఏళ్ల నుంచి కార్పొరేషన్ కోసం స్వర్ణకారులు ఎదురుచూస్తూ ఉన్నారు. స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుపై ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణకారుల నుంచి హర్షం వ్యక్తం అవుతోంది. మంగళగిరికి చెందిన లక్ష్మీనరసింహ గోల్డ్‌స్మిత్ వెల్ఫేర్ సొసైటి ప్రతినిధులు గురువారం ఉండవల్లి ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేశ్‌ను కలిసి కేక్ కట్ చేసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించి అందరూ కలిసి విధివిధానాలు రూపొందించాలని కోరారు. మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సొసైటి ప్రతినిధులతోపాటు స్వర్ణకార కార్మికులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ చొరవతో స్వర్ణకారుల కల సాకారం

● జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి సిటీ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కృషి, చొరవతో దశాబ్దాల కాలంనాటి స్వర్ణకారుల కల సాకారమైందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి జనసేన కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి లోకేశ్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకై కేబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. జనసేన పార్టీ తరఫున మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలను తెలియజేశారు. వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న పల్లెపండుగ

దుగ్గిరాల, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని మూడు గ్రామ పంచాయతీల్లో గురువారం జరిగిన పల్లెపండుగలో రూ.55 లక్షలతో ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. మండలంలోని చిలువూరు, తుమ్మపూడి, రేవేంద్రపాడు గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద నాలుగో రోజు ప్రారంభించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, జనసేన అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, ఎంపీడీవో అడిగొప్పుల శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ టీ గోవర్ధనరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ జడ్పీటీసీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎన్ఈజీఎస్ నిధులు కీలకం

● ఎంపీడీవో రమేష్‌బాబు

వట్టిచెరుకూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనలో ఎన్ఈజీఎస్ నిధులు కీలకం కానున్నాయని ఎంపీడీవో రమేష్‌బాబు వెల్లడించారు. మండలంలోని అనంతవరప్పాడులో గురువారం నిర్వహించిన పల్లెపండుగ కార్యక్రమంలో గతంలో గ్రామసభలో ఎంపిక చేసిన సీసీ రోడ్ల నిర్మాణ పథకాల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద గ్రామ సర్పంచ్ దారా వెంకటరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌బాబు, పీఆర్ ఏఈ కిషోర్‌బాబు, గ్రామ ఉపసర్పంచ్ యర్రగుంట్ల శేఖర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ గణాంకాలపై అలసత్వం వద్దు

● డీపీవో సాయికుమార్

తుళ్లూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): స్కిల్ డెవలప్‌మెంట్‌లో గణాంకాల నమోదుపై ఆలసత్వం వద్దని, గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతమయ్యే విధంగా చర్యలుండాలని డీపీవో సాయికుమార్ అన్నారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నమోదు ఎంతవరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంపీడీవో శిల్పా కానూరి, పంచాయతీల కార్యదర్శులు, ఈవోపీఆర్డీ పాల్గొన్నారు.

దాతల సహాయంతో వాటర్ ట్యాంక్ నిర్మాణం

తాడికొండ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల దాహార్తిని తీర్చటానికి దాతల సాయంతో వాటర్ ట్యాంకును నిర్మించినట్లు టీడీపీ రాష్ట్ర వాణిజ్యవిభాగం జనరల్ సెక్రటరి బండ్లకోటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు తాయి కాంతికిరణ్ తెలిపారు. గురువారం తాడికొండ శివారు బడేపురం గ్రామంలోని గరువులు ఏరియాలో నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు కాలిశెట్టి రాజీవ్, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరపై పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్స్ విక్రయం

● డీఎస్‌వో కోమలి పద్మ

గుంటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతుబజార్లు, హోల్‌సేల్ దుకాణాల్లో తక్కువ ధరకే పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి పీ కోమలి పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పామాయిల్ లీటర్ ప్యాకెట్ రూ.110కి, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124 చెల్లించి తీసుకోవచ్చన్నారు. మంగళగిరి టౌన్‌లో నాలుగు, ప్రత్తిపాడు, కాకుమాను, పెదనందిపాడులో ఒక్కో హోల్‌సేల్ షాపులో వీటి విక్రయాలు మొదలయ్యాయన్నారు. వినియోగదారులు రేషన్‌కార్డు తీసుకొని వెళ్లి మూడు పామాయిల్ ప్యాకెట్లు, ఒక సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్‌ని కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

మా గృహాల మధ్యన మద్యం షాపు పెట్టొద్దు

మేడికొండూరు, అక్టోబర్ 17(ఆంధ్రజ్యోతి): మా గృహాల మధ్యన మద్యం దుకాణం పెట్టవద్దని సిరిపురం గ్రామానికి చెందిన దూదేకుల కాలనీవాసులు గురువారం మేడికొండూరు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో గ్రామానికి దూరంగా ఉన్న మద్యం షాపును ప్రస్తుతం మా గృహాల మధ్యన పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని, గృహాల మధ్యన మద్యం షాపు వల్ల అనేక అగచాట్లు ఎదుర్కొవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులుస్పందించి మద్యం దుకాణం పెట్టకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

వృథాగా ప్రభుత్వ భవనాలు



నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయం

● నిరుపయోగంగా ఆర్అండ్‌బీ, ఎంపీడీవో కార్యాలయాలు
● లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలు
● ప్రారంభోత్సవాలు జరిగినా, పాత భవనాల్లోనే ఉద్యోగులు
● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

తాడికొండ, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజాధనాన్ని ఉపయోగించి నిర్మించిన ప్రభుత్వ భవనాలు వృథాగా మిగిలిపోతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల అలసత్వం వల్ల లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారుతున్నాయి. అట్టహాసంగా భవనాల ప్రారంభోత్సవాలు జరిగినా, పాత భవనాల్లోనే ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఇరుకిరుకుగా ఉన్న భవనాల్లోని ఉద్యోగులు కూర్చొని తమ పనులు చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే తాడికొండ మండలపరిషత్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ నూతన భవనాన్ని నిర్మించటానికి 2016లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అయితే నిధుల్లేని కారణంతో నిర్మాణ పనులు సగంలోనే నిలిచిపోయాయి. అనంతరం ప్రభుత్వం మారిన తరువాత నిధులు మంజూరు చేసి భవనాన్ని పూర్తి చేశారు. పూర్తి చేసిన భవనాన్ని 2023 జూన్ 29 తేదీన జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, కత్తెర సురేష్‌కుమార్‌లు అట్టహాసంగా ప్రారంభించారు. భవనాన్ని ప్రారంభించి సంవత్సరాలు గడిచినా ఇంతవరకు నూతన భవనంలోకి ఉద్యోగులు వెళ్లలేదు. పాత భవనంలోనే ఉండి విధులు నిర్వహిస్తున్నారు. అయితే కార్యాలయంలోని పాత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దాన్ని కూల్చి వేశారు. ఆ భవనంలో ఎంపీపీ ఛాంబర్, డీఆర్‌డీఏ, ఎస్ఆర్ఈజీసీ కార్యాలయాలు ఉండేవి. భవనం కూల్చివేతతోనే డీఆర్‌డీఏ, ఎస్ఆర్ఈజీసీ అధికారులు, సిబ్బంది మరో పాత భవనంలోనే ఇరుకిరుకుగా కూర్చొని విధులు నిర్వహించారు. అయితే 2024 ఎన్నికల సమయంలో ఎన్నికల అధికారి మండల పరిషత్ నూతన భవనాన్ని ఎన్నికల విధుల కోసం వినియోగించుకున్నారు. ఎన్నికలు ముగిసిన తరువాత తిరిగి భవనానికి తాళాలు పడ్డాయి. రహదారులు, భవనాల శాఖ ఉపకార్య నిర్వాహక ఇంజనీరు భవనానికి కూడా తాళాలు పడ్డాయి. భవనం తాళాలు తీసి ఏళ్లు గడుస్తున్నా అధికారులు మాత్రం కార్యాలయం వైపు కన్నెత్తి చూడటం లేదు. పేరుకే కార్యాలయం కానీ సిబ్బంది ఒక్కరోజు కూడా స్థానికంగా అందుబాటులో ఉన్న దాఖలాలు లేవు. ఐదేళ్ల క్రితం భవనం శిథిలావస్థకు చేరుకోవటంతో ప్రతికల్లో కథనాలు రావటంతో రూ.లక్షల్లో వ్యయం చేసి రిపేర్లు చేయించారు. రిపేర్లు చేయించారుగానీ ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా అందుబాటులో ఉండటం లేదు. భవనాన్ని ఒక్క రోజు కూడా ఉద్యోగులు ఉపయోగించలేదు. కొంత కాలం వరకు నాలుగో తరగతి ఉద్యోగి ఉన్నారు. మండలంలో ఆర్అండ్‌బీ రోడ్లు వేసినప్పుడు మాత్రమే సేద తీరటానికి అప్పుడప్పుడు సిబ్బంది వచ్చేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. అయితే తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆర్అండ్‌బీ భవనం ఉండటంతో రెవెన్యూ సిబ్బంది అవసరాలకు వినియోగించుకుంటాము భవనం తాళాలు ఇవ్వమని అధికారులను అడిగినప్పటికీ ఆర్అండ్‌బీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు భద్రపరిచిన భవనం వర్షాలకు కారుతుంది. రెవెన్యూ రికార్డులు భద్రపరుచుకోవడానికి ఈ భవనం ఉపయోగపడుతుందని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. వీఆర్‌వోలు పనులు చేసుకోవడానికైనా ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు. ఏవరికీ ఉపయోగపడకుండా ఆర్అండ్‌బీ భవనం నిరుపయోగంగా ఉంది.



నిరుపయోగంగా ఉన్న ఆర్అండ్‌బీ కార్యాలయం

నృసింహుని హుండీ ఆదాయం రూ.45.51 లక్షలు

మంగళగిరి సిటీ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీలను గురువారం లెక్కించారు. ఎగువ సన్నిధిలోని హుండీల ద్వారా రూ.18,90,274, దిగువ సన్నిధిలోని హుండీల ద్వారా రూ.25,30,803, శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీల ద్వారా రూ.85,800, నిత్యాన్నదాన పథకం కింద రూ.44,259లు కలిపి మొత్తం రూ.45,51,136లు వచ్చినట్టు దేవదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ ఈవో అన్నపురెడ్డి రాకోటిరెడ్డి తెలిపారు. మూడు నెలల కాలానికి గాను గతంతో పోలిస్తే ఈమారు రూ.29,259లు అదనంగా వచ్చిందన్నారు. హుండీల లెక్కింపును కాజ గ్రూపు దేవస్థానాల కార్యనిర్వహణాధికారి పీ వెంకటరెడ్డి పర్యవేక్షించారు.

పెరిగిన శ్రీమహంకాళీ అమ్మవారి ఆదాయం

దుగ్గిరాల, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): కేఆర్‌కొండూరులోని శ్రీమహంకాళీ అమ్మవారి దేవస్థానం హుండీల్లోని కానుకలను గురువారం లెక్కించారు. జూన్‌లో లెక్కింపు ద్వారా మూడునెలలకు గానూ రూ.12,10,467ల ఆదాయం లభించగా, గడచిన మూడు నెలలకు వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.15,81,924 వచ్చినట్లు ఆలయ ఈవో కోగంటి సునీల్ తెలిపారు. గత మూడు నెలలతో పోల్చుకుంటే రూ.3,71,457ల అదనపు ఆదాయం లభించనట్లు తెలిపారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, వ్యవస్థాపక ధర్మకర్త రంగప్రసాద్, అర్చకులు, స్వచ్ఛంద సేవాసంస్థల సిబ్బంది లెక్కింపులో పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు

కాకుమాను, అక్టోబరు 17: స్థానిక నన్నపనేని వారి జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బొనిగల శాశ్వత స్వర్ణాంధ్ర 2047 ఉపన్యాస పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఎంఈవో కేవీఎఫ్ కెన్నడీ తెలిపారు. పాఠశాలలో విద్యార్థిని శాశ్వతను గురువారం ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అభినందించారు.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● పల్లె పండుగ వారోత్సవాల్లో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

ఫిరంగిపురం, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా వేములూరి పాడు, ఫిరంగిపురం, కండ్రిక, యర్ర గుంట్లపాడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. నాలుగు మండలాల్లో రూ.3 కోట్ల పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. మండలంలో నాలుగు గ్రామాలకు రహదారుల బాగుకై రూ.75 లక్షలు వెచ్చించనున్నామన్నారు. విజ్ఞానపురంలో కమ్యూనిటీ హాల్ రూ.కోటితో చేస్తామన్నారు. రహదారులు, తాగునీటి సమస్య అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ సమస్య, కార్మెల్ మాత కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. అలాగే ప్రస్తుతం శంకుస్థాపన చేస్తున్న రహదారులను సంక్రాంతికి ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. వేములూరిపాడు నుంచి వైసీపీ కార్యకర్తలు 50 మంది టీడీపీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. వేములూరిపాడు, అమీనాబాద్‌లలో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి కోటేశ్వరరావు, మండవ నరసింహారావు, బత్తుల రమేష్, నల్లజర్ల అప్పయ్య, చెక్కా హనుమంతరావు, హృదయరాజు, డీఈ కొండయ్య, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జే ప్రసాదరావు, సర్పంచులు తడవర్తి కేశవరావు, మేడాబాబు, కటికల రామకోటేశ్వరరావు, సయ్యద్ రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.



ఫిరంగిపురంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

● తుళ్లూరు మండలంలో..

తుళ్లూరు, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాభివృద్ధి చేయటమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ అన్నారు. పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా గురువారం పెదపరిమిలో 30 లక్షల సిమ్మెంట్ రోడ్లకు, వడ్డమానులో 20 లక్షల సిమెంట్ రోడ్లకు, హరిశ్చంద్రపురం ముస్లిం బజారులో 25లక్షల సిమెంట్ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, తెలుగురైతు రాష్ట్ర నాయకులు నూతలపాటి రామారావు, నరేష్, కొమ్మినేని నాని, మూల్పూరి శ్రీనివాసరావు, పోతు గుంట నర్సయ్య, చిన శ్రీధర్, కర్నాట శ్రీనివాసరావు, రాయపాటి హరిబాబు, పిన్నక అప్పారావు, సాంబశివరావు, పుచ్చకాల గిరిబాబు, కొమ్మినేని కోటేశ్వరావు, కట్టా నరసింహారావు, బుడ్డి సతీష్, బెల్లంకొండ నరసింహారావు, జనసేన మండల అధ్యక్షుడు ఎర్రగోపు నాగరాజు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, తెలుగుమహిళా అధ్యక్షురాలు ఎర్రమనేని నాగమల్లేశ్వరి, మాజీ ఎంపీ టీసీ షైనేని గిరిజా, ఎంపీడీవో శిల్పా, ఎమ్మార్వో సుజాత తదితరులు పాల్గొన్నారు.

వరదసాయం అక్రమాలపై కొనసాగుతున్న విచారణ

● మా ఖాతాలో ఎలా పడిందో తెలియదంటున్న కొందరు రైతులు
● వాస్తవ బాధితులకు అందని సాయం



వెలవర్తిపాడులో రైతులను విచారిస్తున్న అధికారులు

మేడికొండూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలో వరద సాయం అక్రమాలపై అధికారుల విచారణ గురువారం కూడా కొనసాగింది. వరద సాయం అందిన సర్వే నంబర్లలోని రైతులను విచారించగా వాస్తవంగా తమకు పంట నష్టం జరిగినా సాయం అందలేదని పలువురు రైతులు విచారణ అధికారుల ఎదుట రాత పూర్వకంగా వాంగ్మూలమిచ్చారు. వరద సాయం పొందిన రైతులను విచారించగా తమ ఖాతాలో వరద సాయం ఎలా పడిందో తమకు తెలియదని అధికారుల ఎదుట చెప్పారు. వ్యవసాయ సిబ్బందిలో ఒకరు తమ ఖాతాలో పడిన నగదును డ్రా చేయించి తీసుకున్నారని, తాము వ్యవసాయం చేయడం లేదని తెలిపారు. మేడికొండూరుకు చెందిన పత్తి వ్యాపారి, మండల వ్యవసాయశాఖలో పనిచేస్తున్న ఉద్యోగి వీరిద్దరు కలసి ఎక్కువ మంది రైతులను మోసగించి వారి ఖాతాలో వరద సాయం వేయించి డ్రా చేసుకున్నారని అధికారుల విచారణలో వెల్లడైంది. వెలవర్తిపాడు గ్రామంలో 106 హెక్టార్లలో 104 మంది రైతులు నష్టపోయినట్టుగా అధికారులు ప్రభుత్వానికి జాబితా పంపారు. ఈ మేరకు వరద సాయం అందింది. ఈ గ్రామంలో సాగు చేస్తున్న రైతులకు బదులుగా సమీప గ్రామాలకు చెందిన కొంత మంది కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నట్టుగా వ్యవసాయశాఖలో ఒక ఉద్యోగి తన చేతి వాటం ప్రదర్శించి జాబితా రూపకల్పనలో చక్రం తిప్పినట్టు అనేక మంది రైతులు విచారణ అధికారుల ఎదుట తేల్చి చెబుతున్నారు. తమపై ఎటువంటి కేసులు పెట్టవద్దని తమ ఖాతాలో పడిన వదర సాయం మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తామని ఒకరిద్దరు రైతులు అధికారులకు వివరించారు.

పరిశీలించాకే పూర్తి వివరాలు వెల్లడిస్తాం

వరద సాయం పొందిన రైతులు, కౌలు రైతులను విచారించడంతో పాటు వరద ముంపునకు గురైన భూములను పరిశీలించాకే పూర్తి వివరాలు వెల్లడిస్తామని విచారణ చేపట్టిన ఏడీఏ తిరుమలాదేవి, డీసీఎల్ అధికారి సునీతా తదితరులు తెలిపారు. వరద సాయం తమకు అందలేదని చెప్పిన రైతుల నుంచి వినతి పత్రం తీసుకుంటున్నామని, ఆయా సర్వే నంబర్లలో ఎవరూ వరద సాయం పొందారో పూర్తిగా పరిశీలించాల్సి ఉందని చెప్పారు. ఇప్పటికే జాబితాలో 70శాతం వరకు విచారణ పూర్తి అయినట్టు తెలిపారు. వెలవర్తిపాడు గ్రామంతో మరో రెండు బృందాలు మేడికొండూరు, కొర్రపాడు గ్రామాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

20న చలపతి ఫార్మసీలో ఓపెన్ చెస్ టోర్నమెంట్

తాడికొండ, అక్టోబరు 17: లాం చలపతి ఫార్మసీ కళాశాలలో ఈనెల 20వ తేదీన తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వ హిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. గురువారం ఫార్మసీ కళాశాలలో చెస్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ చలపతి ఫార్మసీ కళాశాల, ఆనంద్ చెస్ వింగ్స్ సంయుక్తంగా తెలుగు స్టేట్స్ ఓపెన్ చెస్ టోర్నమెంట్-2024 పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ.80 వేల నగదు బహుమతులను అందజేస్తున్నట్లు చెప్పారు. టోర్నమెంట్లో పాల్గొనే వారు రూ.800 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9703049378లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఆనంద్ చెస్ వింగ్స్ డైరెక్టర్ ఎం గోపీనాథ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ భానుప్రకాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల వద్ద నేడు ధర్నా

తాడేపల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం 2022-23 సంవత్సరాలకు వాడిన విద్యుత్‌పైన ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.8114 కోట్లు ప్రజలమీద భారం వేయాలని ప్రణాళికలు సిద్ధం చేసిందని సీపీఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. విద్యుత్ భారం వేయరాదని, ఇప్పటికే ప్రజలు సతమతమవుతున్నారని చెప్పారు. అన్ని మండలకేంద్రాల్లోని విద్యుత్‌సంస్థల దగ్గర సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా తాడేపల్లి మండలం మెల్లెంపూడిలో సబ్‌స్టేషన్ వద్ద ధర్నా శుక్రవారం ఉదయం జరుగుతుందని సీపీఎం శ్రేణులు ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



దుగ్గిరాలలోని స్వచ్ఛందసేవా సంస్థ దోస్త్ తరఫున టీడీపీ వాణిజ్యవిభాగ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గూడూరు వెంకట్రావు, దోస్త్ కో-ఆర్డినేటర్ గద్దె శ్రీనివాస్‌లు రూ.2.50లక్షల నగదు చెక్కును, మంత్రి నారా లోకేశ్‌కు ఉండవల్లిలోని నివాసంలో గురువారం కలిసి ముఖ్యమంత్రి సహానిధి నిమిత్తం అందించారు. **(దుగ్గిరాల)**

సీపీఐ నేత షేక్ జాన్ మృతి

తాడికొండ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని పొన్నె కల్లు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు షేక్ జాన్ సాహెబ్(80) గుండెపోటుతో గురువారం ఉదయం మరణించాడు. జాన్‌సాహెబ్ మృతదేహాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్‌లు స్థానిక నాయకులతో కలిసి సందర్శించి నివాళి అర్పించారు.

వాల్మీకి జీవితం నేటితరానికి మార్గదర్శకం : కేసన

మంగళగిరి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): వాల్మీకి మహర్షి పట్టుదల, అకుంఠిత దీక్ష, కఠోర జీవన నియమాలు నేటి తరం ప్రజలందరికీ మార్గదర్శకమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నేతలు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పారేపల్లి మహేష్, ఉప్పాల రాజ్‌కిరణ్, పవన్, దానా గౌడ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

● మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్ బాషా, అధికారులు, సిబ్బంది నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● మంగళగిరి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎర్రబాలెంలో వాల్మీకి బోయ యూత్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. తొలుత వాల్మీకి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి జయంతిని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై నేతలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

● తాడేపల్లి టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి వెంకటరావు ఇతర నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు వల్లభనేని వెంకట్రావు, అద్దంకి మురళి, మేకా పుల్లారెడ్డి, ఇట్టా భాస్కర్, నాగేశ్వరరావు, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

● కాకుమాను, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ వెంకట స్వామి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో..

తాడికొండ, అక్టోబరు 17(ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ జీ రామచంద్రరావు మాట్లాడుతూ ఆదికవిగా పేరుగాంచిన వాల్మీకి రచయితలకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ డీఈగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకారం

తెనాలి, మారీసుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణ పురపాలక సంఘ డీఈగా శ్రీనివాసులు గురువారం బాధ్యతలను స్వీకరించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. సాధారణ బదీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న డీఈ నాగభూషణం గుంటూరు కార్పొరేషన్‌కి బాపట్ల నుంచి శ్రీనివాసులును తెనాలి పురపాలక సంఘానికి బదిలీపై వచ్చారని తెలిపారు.

24వ వార్డులో అసిస్టెంటు కమిషనర్ పరిశీలన

తెనాలి, మారీసుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వహణను సక్రమంగా చేయాలని అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు సూచించారు. గురువారం పట్టణంలోని 24వ వార్డులో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చెత్త సేకరణ మూడు బుట్టల విధానంలో నిర్వహిస్తున్నామన్నారు. తడిచెత్త, పొడిచెత్త, ప్రమాదకర వస్తువుల కోసం మూడు బుట్టల విధానాన్ని వినియోగించాలని కోరారు. ప్రజలు చెత్తను మురుగు కాలువలో, డ్రెయిన్‌లలో పోయరాదని పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడికి గాయాలు

తెనాలి, మారీసుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధునికి గాయాలైన ఘటనపై గురువారం కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ ఎస్‌ఐ వెంకటేశ్వరావు తెలిపారు. ఎస్‌ఐ వెంకటేశ్వరావు తెలిపిన కథనం ప్రకారం స్థానిక చెంచుపేట డొంకరోడ్డులో నివాసముండే డి వెంకటేశ్వర్లు తన మనుమరాలిని స్కూల్ నుంచి ఇంటికి తీసుకొని వెళ్లేందుకు చెంచుపేటలోని ప్రధాన రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ద్విచక్ర వాహనదారుడు అతనిని ఢీకొట్టడంతో గాయపడ్డాడు. స్థానికులు స్పందించి అతనిని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారన్నారు. కాగా ఈ ఘటనకు కారకుడైన ద్విచక్ర వాహనదారుడు అక్కడ నుంచి పరారయ్యాడన్నారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వెంకటేశ్వరావు తెలిపారు.

పొన్నూరు తహసీల్దార్‌గా జియావుల్ హక్


బాధ్యతలు స్వీకరిస్తున్న జియావుల్ హక్

పొన్నూరు టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు తహసీల్దార్‌గా జియావుల్ హక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జియావుల్ హక్ మాచర్ల నుంచి పొన్నూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉద్యోగులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్‌ను జియావుల్‌హక్ డిప్యూటీ తహసీల్దార్ కే.రాజామోహన్, కార్యాలయ అధికారులు, సిబ్బంది అభినందించారు.

రహదారులతో గ్రామాల్లో ప్రగతి

● టీడీపీ మండల అధ్యక్షుడు మైలా

చేబ్రోలు, అక్టోబరు17 (ఆంధ్రజ్యోతి): రహదారుల నిర్మాణం ద్వారా గ్రామాల్లో ప్రగతి సాధ్యమని టీడీపీ మండల అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు అన్నారు. మండల పరిధిలోని శ్రీరంగపురం గ్రామంలో రూ.3 లక్షలు, తోట్లపాలెం గ్రామంలో రూ.3 లక్షలు, మంచాల గ్రామంలో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించే సిమెంట్ రోడ్లు నిర్మాణానికి గురువారం కూటమి పార్టీల నేతలు శంకుస్థాపన చేసారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చందు శ్రీరాములు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ అభ్యర్థులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

● పొన్నూరు టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి: పల్లె పండుగతో గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లపాలెంలో రూ.2 లక్షలు, ఆరెమండలో రూ.3.5 లక్షలు, గాయంవారిపాలెంలో రూ.2.5లక్షలు, దండమూడిలో రూ.2.5లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కూటమి పార్టీల నాయకులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు మొవ్వ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సుడిలో నిడుబ్రోలు జగనన్న కాలనీ

● గృహాల చుట్టూ వర్షపు నీరు ● బురదమయంగా రహదారులు

పొన్నూరు టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో జగనన్న కాలనీలు సమస్యలకు నిలయాలుగా మారాయి. సకల హంగులతో నిరుపేదలకు పక్కా ఇల్లు ఏర్పాటు చేస్తామనే పేరుతో కోట్లాది రూపాయల వ్యయంతో భూములు కొనుగోలు చేసి ప్రభుత్వం ఆర్భాటంగా కాలనీలను ఏర్పాటుచేసింది. పట్టణంలోని నిడుబ్రోలు టిడ్కో గృహ సముదాయాల సమీపంలో 40 ఎకరాలో కోట్లాది రూపాయల వ్యయంచేసి ఈ కాలనీలను ఏర్పాటుచేశారు. పొన్నూరు పట్టణంలోని 4,800 మందిని లబ్ధిదారులుగా చూపిస్తూ స్థల కేటాయింపులు జరిపారు. అయితే ఆనాటి పాలకులు చెప్పిన మాటలకు స్థానిక పరిస్థితులకు పొంతనే లేకుండా పోయింది. లోతట్టు పంట భూములను జగనన్న కాలనీలకు ఎంపిక చేయటంతో ఈ దుస్థితి దాపురించింది. ఈ భూములు వర్షాకాలంలో చిత్తడిగా ఉండటమే కాకుండా పడిన వర్షపునీరు అక్కడే నిల్వ ఉండి ఎప్పుడు చెరువులను తలపిస్తూ ఉంటాయి. కాలనీ ఏర్పాటు చేసినప్పట్టి నుంచి స్థలాల మెరక చేయకపోవటంతో లబ్ధిదారులు నానా ఆగచాట్లు పడుతున్నారు. స్థల మంజూరు తర్వాత అప్పటి ప్రభుత్వం లబ్ధిదారులను ఒత్తిడి పెట్టి నిర్మాణం ప్రారంభింపచేసింది. ఇళ్ల నిర్మాణం ప్రారంభించకుండా కేటాయించిన స్థలాలను రద్దు చేస్తామని జారీచేసిన హెచ్చరికల నేపథ్యంలో లబ్ధిదారులు అప్పులుచేసి మరీ ఇంటి నిర్మాణం


బురదమయంగా మారిన కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి


జగనన్న కాలనీలో గృహాల చుట్టూ చేరిన వర్షపు నీరు

ప్రారంభించారు. బేస్‌మెంట్ లెవల్ వరకు నిర్మాణం పూర్తి చేశారు. 350 గృహాలు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నారు.

మౌలిక వసతుల లేమి..

టిడ్కో గృహ సముదాయాల సమీపంలో ఏర్పాటుచేసిన కాలనీలో మౌలిక వసతుల లేమితో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం ఒత్తిడితో ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుని కూడా ఆ గృహాలో లబ్ధిదారులు నివసించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. కాలనీలోకి ప్రవేశించేందుకు ఏర్పాటుచేసిన ప్రధాన రహదారితో పాటు అంతర్గత రహదారులు కూడా పూర్తి చేయకపోవటంతో కాలనీలోకి రాకపోకలు సాగించాలంటే బురద రహదారిలోనే వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. కాలనీలో విద్యుత్ సౌకర్యం ఉన్నప్పటికి రాత్రివేళ రాకపోకలు సాగించాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసిందంటే లబ్ధిదారుల బాధలు వర్ణనాతీతం. రహదారులపై భారీగా వర్షపునీరు చేరి వాన నీటిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. గృహాలన్నీ పల్లపు ప్రాంతంలో ఉండటంతో గృహాల చుట్టూ వర్షపునీరు చేరి రోజుల తరబడి నిల్వ ఉంటోంది. ఈ నీటిలో వ్యాధి కారక దోమలు వృద్ధి చెంది అనారోగ్య సమస్యలు తలెత్తున్నాయి. విష సర్పాలు అసంపూర్తి నిర్మాణాల్లోకి చేరి గృహాల్లోకి వస్తున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వమైనా తమ మొర ఆలకించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

తెనాలి అర్బన్, అక్టోబరు (ఆంధ్రజ్యోతి) : ఏపీ నవ చైతన్య బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. గురువారం మార్కెట్‌లోని కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో మహర్షి, ఆదికవి వాల్మీకి జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కందుల సాంబశివరావు గౌడ్, సెక్రటరీ మల్లంపల్లి భీష్మపాములు, నియోజకవర్గ అధ్యక్షుడు తాడిబోయిన ప్రవీణ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు చట్టు శ్రీనివాసరావు, బుర్రా శ్రీను, ఆర్టీసీ శ్రీను, కాపూరు శ్రీనివాస్, పసుపులేటి శివసురేష్ తదితరులు పాల్గొన్నారు.

● తెనాలి, మారీసుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిసర ప్రాంతాలలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర పండగగా మహర్షి వాల్మీకి జయంతిని మున్సిపల్ అధికారలు నిర్వహించారు. ఈ కార్యక్రామానికి ముఖ్య అతిథిగా పురపాలక సంఘ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పాల్గొని ఆయన


వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘ సభ్యులు

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదికవి మహర్షి వాల్మీకి బోయ కుటుంబంలో జన్మించి దారిదోపిడి దొంగగా జీవనం సాగించిన వ్యక్తి మహర్షిగా పరివర్తనం చెంది వాల్మీకిగా మారి శ్రీరామ చరితను రామాయణం రూపంలో మానవాళికి అందించిన మహోన్నత వ్యక్తిఅని కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు, ఎంఎచ్‌వో డాక్టర్ హెలెన్ నిర్మల, ఆర్‌వో రాంప్రసాద్, మేనేజర్ చండీ దేవసేన, టీపీవో సాంబశివరావు, ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శేషన్న, అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు, ఎంహెచ్‌వో డాక్టర్ హెలెన్ నిర్మల తదితరులు

పందుల పెంపకాన్ని సక్రమంగా నిర్వహించండి

● మున్సిపల్ కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పందుల పెంపకందారులు పందులను సక్రమంగా పెంచాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న సూచించారు. పట్టణ పురపాలక సంఘ కౌన్సిల్ హాల్‌లో గురువారం పందుల పెంపకందారులతో మున్సిపల్ కమిషనర్ శేషనన్న ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యే దృష్టి పెట్టామని దానికి పందుల పెంపకందారులు సహకరించాలని కోరారు. పట్టణంలో పలు వీధులలో పందుల సంచారం పెరిగిందని, అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతోందని పులువురు తమకు ఫిర్యాదు చేశారన్నారు. పందుల సంచారంతో వార్డులో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. పందులతో ఆనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉన్నందున పెంపకందారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఇకనైన పెంపకందారులు పందులను రోడ్లపై సంచరించకుండా చూడాలని, నిర్ణీత స్థలాలలోనే వాటిని పెంచాలని కోరారు. తాము చేసిన సూచనలు పాటించకుంటే పందులను పట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు, ఎంఎచ్‌వో డాక్టర్ హెలెన్ నిర్మల మున్సిపల్ అధికారులు, పందుల పెంపకందారులు పాల్గొన్నారు.


చేబ్రోలు పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు, మహిళలు

జనావాసాల మధ్య మద్యం షాపు వద్దు

● వేజండ్లలో మహిళల నిరసన.. టీడీపీ నేతల మద్దతు

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వేజండ్ల గ్రామంలో జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ గురువారం గ్రామ మహిళలు నిరసనకు దిగారు. వేజండ్ల గ్రామంలో మసీదు సందులో నూతనంగా మద్యం దుకాణం దక్కించుకున్న వ్యక్తి షాపును గురువారం ప్రారంభించాడు. ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో దుకాణం వద్దకు వెళ్లి దుకాణాన్ని తీసివేయాలని దుకాణ యజమానితో వాగ్వివాదానికి దిగారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ నాయకులు మద్యంషాపు వద్దకు చేరుకొని మహిళల ఆందోళనకు మద్దతుగా నిలిచారు. అనంతరం దుకాణ యజమానిపై చేబ్రోలు పోలీసులకు, ప్రతిపాడు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు: కమిషనర్


దుకాణదారులతో మాట్లాడుతున్న కమిషనర్ రమేష్ బాబు

పొన్నూరు టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘం పరిధిలో రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు తెలిపారు. గురువారం పొన్నూరు - నిడుబ్రోలులోని వివిధ వార్డులో కమిషనర్ పర్యటించారు. నిడుబ్రోలులోని టిడ్కో గృహ సముదాయం వద్ద ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉంటోందని స్థానికులు ఫిర్యాదు చేయటంతో పారిశుధ్య కార్మికులను రప్పించి నీటిని మళ్లించారు. పట్టణంలోని పలు ప్రాంతాలో వర్షపునీరు నిల్వ ఉన్న రహదారులను పరిశీలించారు. వర్షపునీరు మురుగు కాల్వలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్, పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. రహదారుల వెంట చెత్తను వేయవద్దని ఎస్‌పీపీ రోడ్డులోని దుకాణాదారులను హెచ్చరించారు.

రైతుబజార్లు, హోల్‌సేల్ దుకాణాల్లో తక్కువ ధరకు నూనెల విక్రయం

● డీఎస్‌వో కోమలి పద్మ

గుంటూరు, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతుబజార్లు, హోల్‌సేల్ దుకాణాల్లో తక్కువ ధరకే పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి పీ కోమలి పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పామాయిల్ లీటర్ ప్యాకెట్ రూ.110కి, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124 చెల్లించి తీసుకోవచ్చన్నారు. గుంటూరు నగరంలోని ఆర్‌టీసీ బస్టాండ్, చుట్టుగుంట రైతుబజార్‌తో పాటు పట్నంబజారులోని 11 హోల్‌సేల్ వంటనూనెల దుకాణాలు, తెనాలిలో రెండు రైతుబజార్లు, 22 హోల్‌సేల్ షాపులు, పొన్నూరులో రైతుబజార్, ఆరు దుకాణాలు, మంగళగిరి టౌన్‌లో నాలుగు, చేబ్రోలులో ఒకటి, ప్రత్తిపాడు, కాకుమాను, పెదనందిపాడులో ఒక్కో హోల్‌సేల్ షాపులో వీటిని విక్రయాలు మొదలయ్యాయన్నారు. వినియోగదారులు రేషన్‌కార్డు తీసుకొని వెళ్లి మూడు పామాయిల్ ప్యాకెట్లు, ఒక సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్‌ని కొనుగోలు చేయవచ్చని తెలిపారు.


సచివాలయ ఉద్యోగుల నుంచి వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

సచివాలయ సేవలను ప్రజలకు చేరువచేయండి

● తహసీల్దార్ గోపాలకృష్ణ

తెనాలి రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సచివాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేలా సచివాలయ ఉద్యోగుల సేవలు మెరుగుపరుచుకోవాలని తహసీల్దార్ గోపాలకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని చినరావూరు వార్డు సచివాలయాన్ని తహసీల్దార్ గోపాలకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో అందుబాటులో ఉన్న సేవలను పరిశీలించారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయని అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సచివాలయ ప్రాంగణంలో మద్యం వంటివి సేవిస్తూ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తమకు ఫిర్యాదు అందిందన్నారు. దీనిపై పోలీసులకు స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. ప్రతి రోజు పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు ఇక్కడ వాచ్‌మెన్‌ను నియమించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేసేందుకు సచివాలయాలు పనిచేస్తున్నాయని వాటి సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సబ్సిడీ స్టాల్స్‌ను సద్వినియోగం చేసుకోండి

● రైతుబజార్లలో స్టాల్స్ పరిశీలించిన తహసీల్దార్


స్టాల్స్ విక్రేతలతో మాట్లాడుతున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

తెనాలి రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పెరిగిన నిత్యావసరాల ధరల భారం పేదలపై పడకూడదన్న సదుద్దేశంతో ప్రభుత్వం వాటిని సబ్సిడీతో అందించేలా ప్రత్యేక స్టాల్స్‌ను నిర్వహిస్తుందని తహసీల్దార్ గోపాలకృష్ణ చెప్పారు. గురువారం పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డు, గంగానమ్మపేటలోని రైతు బజార్లలో అందుబాటులో ఉన్న సబ్సిడీ పాయింట్లను తహసీల్దార్ గోపాలకృష్ణ పరిశీలించారు. అక్కడ స్టాల్స్‌లో విక్రయించేందుకు ఉన్న వంటనూనె, బియ్యం, కందిపప్పు వంటివాటి నాణ్యతలను అమ్మకం ధరలను తనిఖీచేశారు. నాణ్యతల విషయంలో కూడా ఏమైనా లోపాలున్నా, అధిక ధరలకు విక్రయించినా వినియోగదారులు తమకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అపరిచితులకు బ్యాంకు వివరాలు చెప్పొద్దు: డీఎస్పీ

కొల్లిపర, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నేరస్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకుంటూ నగదు దోపిడీకి పాల్పడుతున్నారని డీఎస్పీ బి.జనార్ధనరావు వెల్లడించారు. గురువారం మండల పరిధిలోని అత్తోటలో వారిధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జనార్ధనరావు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఆధార్ వివరాలను తెలియజేయవద్దని, ఓటీపీలు చెప్పవద్దన్నారు. బ్యాంకుల్లో నగదు పోయినట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలను వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రైనింగ్ డీఎస్పీ ఎన్.భార్గవి, సీఐ బెల్లంకొండ శ్రీనివాసరావు, ఎస్‌ఐ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ లక్ష్మణరావు మృతి బాధాకరం

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్, అక్టోబరు 17: న్యాయ కోవిదుడిగా గుర్తింపుపొందిన జస్టిస్ అంబటి లక్ష్మణరావు మృతి బాధాకరం అని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ దూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. జస్టిస్ అంబటి లక్ష్మణరావు మృతికి నరేంద్రకుమార్ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్లలూరు గ్రామానికి చెందిన జస్టిస్ లక్ష్మణరావు అంచెలంచెలుగా ఎదిగి అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ స్థాయికి ఎదిగారన్నారు. మద్యం నిషేధంపై పోరాటం సాగించారన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి దీర్ఘకాలంగా చైర్మన్‌గా పనిచేస్తున్నారన్నారు. జస్టిస్ లక్ష్మణరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తెలిపారు.

మురుగు నీటిని తొలగించిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


తూములూరులో మురుగునీటిని తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

కొల్లిపర, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తూములూరులో పారిశుధ్యం అధ్వానంపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై అధికారులు స్పందించారు. గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సీ, బీసీ కాలనీల్లో పంచాయతీ అధికారులు పంచాయతీ కార్మికులతో అక్రమణలు తొలిగించి గృహాల చుట్టూ, తాగునీటి పంపు వద్ద, రామాలయం వద్ద నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్‌డీ భార్గవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డును అక్రమించుకోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు కూడా సహకరించితే గ్రామంలో ఎక్కడ కూడా మురుగునీరు స్తంభించదని తెలియజేశారు.


శైలజను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పొన్నూరు టౌన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 17వ వార్డు నేతాజి నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త చిమ్మ ప్రభాకరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గురువారం ప్రభాకరరావు గృహానికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడి భార్య శైలజను పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్‌ఖాన్, పిన్నమనేని కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

● మండల వైద్యాధికారి లక్ష్మీసుధ


గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి లక్ష్మీసుధ

కొల్లిపర, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు. గురువారం మండల పరిధిలోని తూములూరు శివారు సుగాలీ కాలనీలో వైద్యాధికారులు మెడికల్ క్యాంపు నిర్వహించారు. గర్భిణులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ గర్భిణులు పోషక విలువైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. టీకాలను తగిన సమయంలో వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ సుమతి, హెల్త్ అసిస్టెంట్ గంగవరపు శ్రీనివాసరావు, అంగన్‌వాడీ, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలు చోరీ

తెనాలి, మారీసుపేట, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): నిత్యం రద్దీగా ఉండే తెనాలి పట్టణంలో పట్టపగలు చోరీ జరిగింది. గురువారం స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక బాలాజీరావుపేటకు చెందిన మహిళ ఉదయం తన ఇంటికి తాళాలు వేసుకొని ఆఫీసుకు వెళ్ళారు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటికి వేసిన తాళాలు ధ్వసంచేసి ఉండటాన్ని గుర్తించారు. ఇంటిలో పరిశీలించగా బీరువా తాళాలు పగలగొట్టి బంగారు నగలు, కొంత నగదును అపహరించినట్లు గుర్తించారు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.